




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక







సంపుటి: 4 సంచిక: 127, పేజీలు - 08

శుక్రవారం, సెప్టెంబర్ 6, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## తెలంగాణ బీజేపీ ఎందుకంత సైలెంట్.?

**- కేంద్ర సహకారం లేకపోవడంపై విమర్శలు - బీజేపీ సమర్థించకోలేకపోతోందా.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ భారతీయ జనతా పార్టీ నాయకులు అసలైన విషయాలపై స్పందించడం లేదు. ముఖ్య నేతలంతా ఎవరికి వారే అన్నట్లుగా ఉంటున్నారు. ఈ పరిమామం వల్ల అసలు బీజేపీలో ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. తాజాగా వరదల విషయంలో కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసింది. అవసరమైన హెలికాప్టర్లు, పవర్ బోట్లు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పంపించలేదని ప్రజల్ని గాలికి వదిలేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీటిని తెలంగాణ బీజేపీ నేతలు కూడా తిప్పికొట్టలేకపోతున్నారు. మామూలుగా అయితే ఏ రేంజ్ లో కావాలంటే ఆ రేంజ్‌లో ఎదురుదాడి చేయవచ్చు. కానీ ఎవరికి వార తమకెందుకు అనుకుంటున్నారు. అందు వల్లే ఎవరూ ముందుకు రావడం లేదు.

### ఖమ్మం వరదల విషయంలో సర్కార్ నిర్లిప్తం

ఖమ్మంకు ఆ స్థాయిలో వరద వస్తుందని ప్రభుత్వం ఊహించలేకపోయింది. బుడమేరు విజయవాడను ముంచింది కాబట్టి ఆ నీరు ఖమ్మం వైపు వస్తుందని అంచనా వేయలేకపోయారు. చివరికి మున్నేరు పెద్ద ముప్పు తెచ్చి పెట్టింది. ఆరేడు అడుగుల ఎత్తున నీరు పారడం అంటే చిన్న విషయం కాదు. మామూలుగా అయితే గోదావరికి వరదలు వస్తే ఖమ్మం జిల్లా ఉలిక్కి పడుతుంది. ఈ సారి మాత్రం భిన్నం. అందుకే ప్రభుత్వం పెద్దగా చర్యలు తీసుకోలేకపోయింది. కేంద్రాన్ని కూడా అప్పటికప్పుడు అడిగి ఎలాంటి డిజాస్టర్ రిలీఫ్ చేపట్టలేకపోయింది. హెలికాప్టర్లు లేకపోవడం వల్ల చాలా మంది ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వం విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. తర్వాత రోజే రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనకు వెళ్లినప్పటికీ.. ప్రభుత్వం పెద్దగా ఏమ చేయలేదన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడింది.

7లో..

## కేజ్రీవాల్ బెయిల్‌పై సుప్రీంకోర్టులో వాదనలు పూర్తి

**- తీర్పు రిజర్వు చేసిన ధర్మాసనం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ దాఖలు చేసిన కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిట్ పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో కీలక వాదనలు ముగిశాయి. తుది తీర్పును సుప్రీంకోర్టు రిజర్వులో ఉంచింది. మంగళవారం ధర్మాసనం తీర్పు వెల్లడించనుంది. ఈ వాదనలను జస్టిస్ట్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం విన్నది. కేజ్రీవాల్ దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లను ఈ ధర్మాసనం విచారణ చేసింది. ఒకటి ముఖ్యమంత్రి అయిన తనను సీబీఐ నేరుగా అరెస్టు చేయడం లీగల్ కాదని వాదిస్తూ కేజ్రీవాల్ ఒక పిటిషన్ దాఖలు చేయగా బెయిల్ కోరుతూ మరో పిటిషన్ వేశారు. ఆగస్టు 5న ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ అభ్యర్థనను తిరస్కరిస్తూ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచించింది. దీంతో కేజ్రీవాల్ తనకు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో జూలై 30న సప్లిమెంటరీ ఛార్జిషీటును సీబీఐ దాఖలు చేసింది. అందులో కేజ్రీవాల్,

7లో..

## వైసీపీలో జగన్ కీలక నియామకాలు

**- పొన్నవోలుకు కీలక పదవి**




అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత నేతల వలసల నేపథ్యంలో అధినేత జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేసుకుంటూ వస్తున్న వైఎస్ జగన్ మరికొన్ని నిర్ణయాలు ప్రకటించారు.

7లో..

## బుడమేరు ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

**- బల్లకట్టుపై ఏలూరు కాలువ దాటి పరిశీలన**

విజయవాడ (ప్రశ్న న్యూస్) విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు గురువారం మరోసారి పర్యటించారు. ఎనికేపాడు వద్ద ఏలూరు కాలువ దాటి బుడమేరు ముంపు ప్రాంతాల్లో బల్లకట్టుపై వెళ్లి పరిశీలించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో పనులపై ఆయన అధికారులతో చర్చించి పంట నష్టం వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కేసరపల్లి వద్ద బుడమేరు కాల్వపై వరద ఉధృతిని పరిశీలించారు. విజయవాడకు మరోసారి ఇలాంటి విపత్తు రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. బుడమేరుకు వరద తగ్గనందున బాధ్యతగా పని చేయాలన్నారు. బుడమేరు కాల్వ ప్రక్షాళన చేపడతామని.. గతంలోనే కాల్వ ఆధునీకరణకు నిధులు కూడా కేటాయించామని చెప్పారు. మరోవైపు, విజయవాడలో ముంపు ప్రాంతాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. వరద పూర్తిగా తగ్గిన చోట

7లో..



## తప్పిన పెను ప్రమాదం

**- పట్టాలపై చంద్రబాబు**

**- అకస్మాత్తుగా వచ్చేసిన రైలు**

7లో..



## హైదరాబాద్‌లో అధునాతన ఏఐ సిటీ

**- 200 ఎకరాల్లో ఏర్పాటు - ఏఐ ఇంటర్‌నేషనల్ సదస్సులో సీఎం రేవంత్**






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరం ఐటీ సెక్టార్‌లో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏఐ అనేది నేటి తరం అద్భుత ఆవిష్కరణ అని కొనియాడారు. నగరంలోని హెచ్ఐసీసీలో ఏఐ ఇంటర్‌నేషనల్ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మంగా నిర్వహిస్తోంది. ప్రతి ఒక్కరికీ ఏఐ అనే థీమ్‌తో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతోంది. ఈ కార్యక్రమానికి ప్రపంచ వ్యాప్తంగా 2 వేల మంది పైగా ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి 25 ఏఐ మార్గదర్శకాలతో రోడ్ మ్యాప్‌ను విడుదల చేశారు. అనంతరం మాట్లాడిన సీఎం.. ప్రస్తుతం ప్రపంచం మొత్తం ఆర్టిఫిషియల్ టెక్నాలజీ (ఏఐ) వైపు చూస్తోందని అన్నారు. కొత్త టెక్నాలజీ ఆశ, భయం అనే రెండింటిని తీసుకొస్తుందని సీఎం వ్యాఖ్యనించారు. కానీ సాంకేతిక పరిజ్ఞానం లేకపోతే ప్రపంచం ఎప్పటికీ మారకుండా అలాగే ఉండిపోతుందని అన్నారు. ఎవరో ఒకరి అద్భుత ఆవిష్కరణలతోనే ప్రపంచంతో పాటు ప్రజల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. ఇటీవల కొత్త ఆవిష్కరణలతో

7లో..

## తెలంగాణలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్



**- విద్యాసంస్థలకు ఉపాధ్యాయ దినోత్సవ కానుక**

**- విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ ప్రకటన**

**- కీలక ప్రకట చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సంచలన నిర్ణయాలతో దూసుకెళ్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిఫ్ట్ ప్రకటించింది. తెలంగాణలో ఉన్న విద్యాసంస్థలకు ఇక నుంచి ఉచితంగానే విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు విద్యుత్‌శాఖ జీవో కూడా జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 27 వేల 862 విద్యాసంస్థలుండగా వాటన్నింటికీ ఇక నుంచి ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. టీచర్స్ డే సందర్భంగా హైదరాబాద్

7లో..

## తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ అరెస్ట్

**- కొణతం దిలీప్‌ను అరెస్ట్ చేసిన సైబర్ క్రైం పోలీసులు**

**- దిలీప్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన కేటీఆర్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ సర్కారుపై, సీఎం రేవంత్ రెడ్డి మీద సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నందుకు గానూ సైబర్ క్రైం పోలీసులు కొణతం దిలీప్‌ను అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ కొణతం దిలీప్ కుమార్ గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ముఖ్య అనుచరుడిగానే కాకుండా బీఆర్ఎస్ ఐటీ విభాగంలో కీలక బాధ్యతలు పోషించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్‌పై విష ప్రచారం చేస్తున్నారంటూ పలు కేసులు నమోదయ్యాయి. అయితే తెలంగాణ లోగోను మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సమయంలో సోషల్ మీడియాలో

7లో..

## తెలంగాణలోని భారీ ఎన్‌కౌంటర్

**- భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా సరిహద్దుల్లో కాల్పులు**

**- ఆరుగురు మావోయిస్టులు మృతి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో చాలా రోజుల తర్వాత భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రాద్రి-ములుగు జిల్లాల సరిహద్దుల్లోని గుండాల, కరకగూడెం మండలాల పరిధిలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నీలాద్రిపేట అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూబింగ్ చేపట్టగా మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరగాయి. ఈ కాల్పుల్లో లచ్చన్న దళానికి చెందిన ఆరుగురు మావోయిస్టులు హతమైనట్లు

7లో..

## కేసీఆర్, స్మితా సబర్వాల్‌కు కోర్టు సమన్లు

7లో..



## ట్రాఫిక్ అలర్ట్

**- 3 రోజుల పాటు ఆ మార్గాల్లో ఆంక్షలు**

7లో..



## ప్రశంస పత్రాలు అందజేసిన:పీవో చిత్ర మిశ్రా



ఏటూరు నాగారం (ప్రశ్నన్యూస్) మండలంలో బాలికల ఆశ్రమ పాఠశాల ఆకుల వారి గణపురం 2023 2024 సంవత్సరానికి గాను యస్ యస్ సి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించినందుకు ఉపాధ్యాయ దినోత్సవం రోజు ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఏటూరు నాగరం ఐటిడిఎ పిఓ చిత్రా మిశ్రా చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయురాలు రేవతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చెంచయ్య, సమ్మయ్య, రామ్మూర్తి, ఉషారాణి, స్రవంతి, శ్యామలత, చంద్రకళ, సుశీల లను శాలువాలతో, పూలదండల తో సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా మొహేమీనా ఖాటూన్. సైన్స్ టీచర్ కు సన్మానం



హన్మకొండ (ప్రశ్న న్యూస్) హన్మకొండ జిల్లా సేంట్ పిటర్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో మొహేమీనా ఖాతూన్. సైన్స్ టీచర్ కు శాలువా కప్పి, బొకే ఇచ్చి సన్మానం చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గొప్ప అధ్యాపకుడిగా, తత్వవేత్తగా, రెండవ రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా టీచర్ డే జరుపుకున్నారు. మొహేమీనా ఖాతూన్ స్కూల్ యాజమాన్యం కు మరియు స్టాఫ్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలలో ఘనంగా సంస్కృతిలో స్వయం పరిపాలన దినోత్సవం

**- పిల్లలలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి పెంచాలి**

**-పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డమీది బాలరాజు**



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లోని సంస్కృతి పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యాబుద్ధులు నేర్పించారు. గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి ఉపాధ్యాయ వృత్తిలోని విలువలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర గొప్పదని అన్నారు. నేటి కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉన్నత స్థానాల్లో చూడాలని ఆశించడం సంతోషకరమన్నారు. కానీ సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత కలిగిన ఉపాధ్యాయ వృత్తిలోకి వెళ్లేందుకు నేటి యువతను సందర్భం చేయకపోవడం విచారకరమన్నారు. ఐఐటీలు, సాఫ్ట్వేర్లు, ఇంజనీరింగ్, మెడికల్ ఇలా అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్టుగానే ఉపాధ్యాయ రంగానికి గూడ ప్రాధాన్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు పాఠశాల స్థాయిలోనే బీజం పడాలన్న సదుద్దేశంతోనే ప్రతి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా పిల్లల్లో చిన్నతనం నుంచే ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆకర్షణ కలిగించేలా చేసిన వారమవుతాం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను విద్యార్థులు గౌరవంగా సత్కరించుకున్నారు.

## కెపిహెచ్బీ కాలనీలో తాగునీటి కనెక్షన్ కలిపించి నీటీ సరఫరా చేయాలి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం కె.పి.హెచ్.బి. డివిజన్, సి.బి.సి.ఐ.డి కాలనీ వాసులు మంచి నీటి సమస్య పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు మరియు స్థానిక కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావుతో కలసి సి.బి.సి.ఐ.డి కాలనీ నందు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు మాట్లాడుతూ సి.బి.సి.ఐ.డి కాలనీ నుండి జంక్షన్ వరకు నీటి కనెక్షన్ ఇవ్వాలని అధికారులకు తెలిపారు. అనంతరం కె.పి.హెచ్.బి.3 వ ఫేజ్ లోని బస్తి దవాఖాన లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బస్తి దవాఖాన లలో సరైన వైద్య సదుపాయలు లేక గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పెడుతున్నారని, కావున డివిజన్ పరిధిలోని బస్తి దవాఖాన లలో వైద్య సదుపాయాలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, రాజేష్ రాయ్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, సి.బి.సి.ఐ.డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# టీచర్స్ కాలనీలో "టిచర్స్ డే"లో ఎమ్మెల్యే శ్రీ గణేష్

**- విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు**

**- దేశభక్తి, ఉన్నత శిఖరాలకు ఏవిధంగా చేరుకోవాలో, అనుకున్నది ఎలా సాధించాలి, కఠోర కృషి తప్పని సరి అంటూ చెప్పిన ఆ మాటలు ఇప్పటికే నాకు గుర్తున్నాయి అన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్**

**- సేవ చేయాలనే దృడ సంకల్పంతో " శ్రీ గణేష్ ఫౌండేషన్ పేరుతో ప్రజలకి పరిచయం.రాజకీయంతో ప్రజలకు మరింత సేవ చేసుకునే అదృష్టం నా సొంతం అయ్యిందన్నారు**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)(భారత దేశంలో ఉన్న 137 కోట్ల జనాభా ఉన్న విషయం అందరికి తెలిసిందే.కానీ దేశంలో పేద,ధనిక వర్గాలంటూ వైవిధ్యం చూపిస్తారు.కానీ సంపన్న వర్గాలైనా, పేదవాడైన చదువులో మాత్రం తేడాలుండవు.ఈ నేపధ్యంలో కటిక దరిద్రుడు అయినా సరస్వతి కుసుమం అయితే చాలు ప్రపంచాన్నే శాసించే ప్రయోజికులౌతారు.మానవుడు సంపాదించుకున్న ఆస్తి దొంగల పాలు కావొచ్చు కానీ, బాహ్య ప్రపంచానికి కనిపించనద చోరీకి గురి కానిది విద్య ఒక్కటే.తనతోకాలిపోయే వరకు తోడుగా, నీడగా నిలిచేది మేధస్సు. కన్నవాళ్లు జన్మనిస్తే, ఉపాధ్యాయులు బోధనతో సమాజంలో కీర్తి ప్రతిష్టలు ఆకాశాన్ని తాకేలా తోడ్పడుతారు.విద్యర్థిదశలో నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించే విద్యార్థులు జీవితంలో స్థిరపడతారు.ముఖ్యంగా సమాజంలో విద్య అందని ద్రాక్షగా మారింది.ప్రభుత్వాల వైఫల్యాల వల్ల పేదా వాడి ఆశ ఆవిరైపోతుంది.ప్రస్తుతం సమాజంలో కార్పొరేట్ విద్యా సంస్థలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయి.గతంలో అయితే ప్రభుత్వ పాఠశాలల్లో చదివి దేశం గౌరవించే విధంగా ఎదిగేవారు.అప్పట్లో సదుపాయాలు లేక పోయినా చదువే తమ ఊపిరి అనుకునేవారు.కానీ ప్రస్తుత సమాజంలో కార్పొరేట్ విద్యా సంస్థలు ఎల్ కే జీ నుంచి ఉన్నత విద్య వరకు లక్షలు, కోట్లు ఖర్చు అవుతున్నాయి.కానీ నూటిలో పది శాతమే ప్రయోజికులు అవుతున్నారు. అంటే ప్రస్తుతం సమాజంలో విద్య విధానాలు ఎలా ఉన్నాయోఅర్థం చేసుకోవచ్చు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న టిచర్స్ కాలనీలో సర్వే పల్లి రామకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరంటిచర్స్ కాలనీ అధ్యక్షుడు కిచ్చెన్న బిక్షపతి రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్.ఆయన మాట్లాడుతూ తన విద్యార్థి దశలో ఎదుర్కోన తీపి గుర్తులను గుర్తు చేశారు.అదిగాక సమాజంలో ప్రతి విద్యార్థి ప్రయోజకుడు కావాలంటే "గురు బోధననే"ఉన్నత స్థానంలో నిలుస్తారు. ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలా పూర్వవైభవం తీసుకువచ్చే పనిలో ఉందన్నారు. అలాగే టీచర్స్ డే పురస్కరించుకుని తిరుమలగిరిలోని టీచర్స్ కాలనీ ఆవరణలో ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్. ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో టీచర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో రిటైర్డ్ టీచర్లకి సన్మాన కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్లకు సన్మానం చేసిన ఎమ్మెల్యే.అనంతరం కార్యక్రమంని ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ సమాజంలోని చిన్నారుల జీవితాలో అమ్మ నాన్న తర్వాత ప్రధాన భూమిక పోషించేది ఉపాధ్యాయులే. నేను ఈ రోజు ఈ స్థాయ్ లో ఉన్నాను అంటే దానికి ముఖ్య కారణం ఆరోజు నాకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులే అని శ్రీ గణేష్ తాను చదువుకునే రోజులని గుర్తు చేసుకున్నారు.

వచ్చే సంవత్సరం సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవాని కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఘణంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి టీచర్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కిచ్చెన్న భిక్షపతిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ,సబితా, మంజు భార్గవి, మోహన్ రెడ్డి , రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారుసిఖ్ విలేజ్: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సిఖ్ విలేజ్ డైమండ్ పాయింట్ వెంకట్ రెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కిడో ప్లై ప్లే స్కూల్ ను ప్రారంభించరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని "ప్లే స్కూళ్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఇబ్రహీం , అస్గర్ తదితరులు పాల్గొన్నారు.గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి లోని "ఆశ్రం హై స్కూల్ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్" లో నిర్వహించిన టీచర్స్ డే వేడుకల్లో పాల్గొనారు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్.అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.విద్యర్థుల సంస్కృతిక కార్యక్రమాలు చూసి పలువురుని అభినందించారు.అలాగే టిచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులకు మేమోంటోలు అందజేశారు. ప్రస్తుతం సమాజంలో పోటీ బాగా ఉన్న విషయం తెలిసిందే, ప్రతి విద్యార్థిలో సృజనాత్మకతమైన, నైపుణ్యాన్ని వెలికి తీస్తే సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతారు. దయ చేసి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన కోరారు. అదిగాక సర్వే పల్లి రామకృష్ణ ఓ సామాన్య ఉపాధ్యాయుడు నుంచి దేశ రాష్ట్రపతి అయ్యారు.దేశ రాష్ట్రపతి వరకు వెళ్లారంటే ఎంతో కృషి చేశారో మనం గుర్తు చేసుకోవాలి అన్నారు. ఒక టీచర్ గా చదువు చెపుతూ సమాజనీ మంచి దారి వైపు నడిపించారు సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు, అలాగే అయినకు అత్యున్నత పురస్కారాలు వద్దని తను పుట్టినరోజుని ఉపాధ్యాయుల దినోత్సవంగా పెట్టాలని ఒక రాష్ట్రపతిగా ఉంటూ కూడా అయినా ఒక ఉపాధ్యాయుడిగా మాత్రమే ఆలోచించిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటాజి ,అడిషనల్ డైరెక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి , చందన, బానోతులాల్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఆర్ఎస్ఐ నకిలీ పోలీస్ అవతారం ఎత్తిన తెలంగాణ ప్రశాంత్

## తనదైన శైలితో విచారించి పట్టుకున్న.. శ్రీశైలం వన్ టౌన్ సిఐ ప్రసాద్ రావు

శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )శ్రీశైలంలో తెలంగాణకు చెందిన ప్రశాంత్ అనే ఫేక్ పోలీస్ వ్యవహారాన్ని శ్రీశైలం సిఐ ప్రసాదరావు గుట్టురట్టు చేశారు ప్రశాంత్ అనే ఫేక్ పోలీస్ ఆఫీసర్ తను హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో అర్ఎస్ఐ అంటూ నకిలీ పోలీస్ హల్ చల్ చేసాడు తను ఆర్ఎస్ఐ అంటూ పోలీస్ కోటాలో ఈనెల 1 వ తేదీన ప్రోటోకాల్ దర్శనం చేయించుకున్నాడు ప్రోటోకాల్ దర్శనం చేసుకొని తిరిగి వెళు తుండగా మొన్న కురిసిన భారీ వర్షాలకు బండ రాళ్లు పడడంతో ఈగలపెంట వద్ద తెలంగాణ అటవీశాఖ,పోలీసులు వాహనాలను నిలిపివేశారు దీనితో ఫేక్ పోలీస్ ప్రశాంత్ తిరిగి సున్నిపెంటకు రావడంతో అతని ప్రవర్తనపై ఎదో అనుమానం రావడంతో శ్రీశైలం సిఐ ప్రసాదరావు తనదైన పద్ధతిలో విచారించగా నకిలీ పోలీస్ ప్రశాంత్ గుట్టురట్టు అయింది విచారించిన సిఐ ప్రసాదరావు ప్రశాంత్ ఫేక్ పోలీస్ అని నిర్ధారణ కావడంతో ఒక్కసారిగా షాక్ అయ్యారు అతనిపై హైదరాబాదులో విచారణ చేయగా గతంలోనూ ఘటకేశ్వర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనులు



చేయిస్తానని 40 వేలు వసూలు చేసినట్లు కేసులు కూడా నమోదు అయిందని ఇతను పోలీసు అధికారులతో పరిచయాలు పెంచుకొని ఇలా ఐడి కార్డులు ఫోటోలు తీసుకుంటూ ఫేక్ పోలీస్ అవతారమెత్తినట్లు సీఐ ప్రసాదరావు తెలిపారు నకిలీ



పోలీస్ ప్రశాంత్ పై కేసు నమోదు చేసి తనతో పాటు ఉన్న కారు అలానే అతని వద్ద 1020 రూపాయల నగదు సీజ్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు శ్రీశైలం సిఐ ప్రసాదరావు తెలిపారు ఎవరైనా ఇకమీదట ఇటువంటి మోసపూరిత వ్యవహారాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ ప్రసాదరావు తెలిపారు

# 'హైడ్రా' బాటలో జీహెచ్ఎంసీ అధికారులు

## - అక్రమ నిర్మాణాలపై ఫోకస్, కూల్చివేతలు ప్రారంభం

### ఎల్బీనగర్ జోన్ లో చర్యలు శూన్యం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 'హైడ్రా' ఈ పేరు వింటేనే అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేస్తున్నారు. ఎవరనేది చూడకుండా ఎంతటి వారున్నా ఉపేక్షించకుండా అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నారు. తాజాగా జీహెచ్ఎంసీ అధికారులు కూడా హైడ్రా బాటలో ప్రయాణిస్తున్నామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధం అంటూ కాలక్షేపం చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్ మెహిదీపట్నం అయోధ్య నగర్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చేశారు. పక్కా ఆధారాలతో రంగంలోకి దిగిన టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. మూడు అంతస్తులకు పర్మిషన్ తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా ఆరు అంతస్తులు నిర్మించారని సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ అధికారి తెలిపారు. ఈ మేరకు నాలుగు, ఐదు, ఆరు అంతస్తులను కూల్చివేసినట్లు చెప్పారు. భోజగుట్టలో ఇలాగే నిబంధనలను విస్మరించారని జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ నుంచి ఎటువంటి పర్మిషన్ లేకుండానే అదనపు అంతస్తులు నిర్మించారని స్థానికులు జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిపైనా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అక్రమ కట్టడాలపై స్పందించిన సెక్షన్ ఆఫీసర్ నర్సింగరావు విచారణ చేపట్టి వాటిని కూడా కూల్చేస్తామన్నారు. పర్మిషన్ ఎన్ని ఫ్లోర్లకు తీసుకుంటే అంత వరకే నిర్మాణాలు చేపట్టాలని అలా కాకుండా ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేపడితే ఉరుకునేది లేదని హెచ్చరించారు. అలాంటి నిర్మాణాలు నేలమట్టం చేయనున్నట్లు చెప్పారు. అయితే అన్ని అక్రమ నిర్మాణాలకు స్లాబులు వేసేవరకు సెక్షన్ ఆఫీసర్ ఎందుకు చర్యలు తీసుకోలేదని చైన్ మెన్ నోటీసులు ఇచ్చి ఎందుకు ఆపలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆర్థిక బలం రాజకీయ బలం ఉన్న వాళ్లను వదిలేస్తున్నారని ఇలా జిహెచ్ఎంసి పరిధిలో చూసుకుంటూ పోతే సెక్షన్ ఆఫీసర్లు, ఏసీపీల





కనుసైగల్లో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పత్రికలలో వచ్చిన కథనాలపై కూడా స్పందించనంత అవినీతిలో టౌన్ ప్లానింగ్ అధికారులు కూరుకుపోయారని స్థానికులు పేర్కొన్నారు. ఇక ఎల్బీనగర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే అధికారులు లేకుండా పోయారని సాక్షాత్ జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## - అక్రమ హోర్డింగ్‌లపై హైడ్రా ఫోకస్..

ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేస్తున్న హైడ్రా తాజాగా నగరంలోని అక్రమ ప్రకటనలపై ఫోకస్ పెట్టింది. నగరంలో ఎటువంటి అనుమతి లేకుండా వేలాదిగా ఏర్పాటు చేసిన ప్రకటన బోర్డులను తొలగించేందుకు రెడీ అయింది. ఈ మేరకు హిమయత్‌నగర్ ప్రధాన రహదారి రోడ్డు డివైడర్‌పై ఏర్పాటు చేసిన ప్రకటన బోర్డులను హైడ్రా సిబ్బంది తొలగించారు. జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి కొడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రకటన సంస్థలు ఏర్పాటు చేసిన బోర్డులన్నింటినీ తొలగించనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

## స్పోర్ట్స్, ఐటీ, ఫార్మారంగాలకు నగరం కేంద్ర బిందువుగా తయారుకాబోతుంది

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**




కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో విద్యా కమిషన్ పై చేస్తూ పిల్లల భవిష్యత్తులో సమూల మార్పులు చేయడం అభినందనీయమన టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పది సంవత్సరాలలో తెలంగాణలో విద్యా వ్యవస్థను కేసీఆర్ భ్రష్టు పట్టించారని, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అంటూ కేసీఆర్ అబద్ధపు వాగ్దానాలు చేశాడనన్నారు. విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి సమూల మార్పు చేస్తూ విద్యా కమిషన్ వేస్తున్నారని, పిల్లల భవిషత్తు మంచిగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి కేజీ నుండి పీజీ దాకా సంస్కరణలు తెస్తున్నారన్నారు. ఇప్పటి వరకు పదకొండు వేల ఉపాధ్యాయ ఉద్యోగ నోటిఫికేషన్ వేశారని, 38 వేల ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు కల్పించారన్నారు. అంతే కాకుండా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ఐటీఐలను టాటా సహకారం తీసుకుని రూ.2500 కోట్లతో ఐటీసీ లు గా మార్చి భవిష్యత్ తరాలకు, విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఎడ్యుకేషనల్, స్పోర్ట్స్, ఐటీ, ఫార్మా వంటి రంగాలకు కేంద్ర బిందువుగా తయారుకాబోతుందని, హైదరాబాద్ నగరాన్ని సాంకేతిక, పారిశ్రామిక నగరంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇప్పటివరకు జంట నగరాలతో పాటు సైబరాబాద్ లు ఉండేవి ఐదేళ్లలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రపంచంలో సుందరమైన నగరంగా రూపుదిద్దుకోబోతుందని అన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలబెట్టాలని రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీని ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.

## ప్రభుత్వం వరద బాధితులకు ఆదుకుంటుంది బోరగం





పోలవరం( ప్రశ్న న్యూస్) పోలవరం నియోజవర్గం వేలూరుపాడులోని గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం పోలవరం నియోజవర్గ ఇన్ చ్ఛా ర్జి శ్రీనివాసులు పర్యటించారు ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు వరద పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు కార్యక్రమంలో కోటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు వివరోకి వెళితే పోలవరం భారీ వర్షాలకు నేలకూలిన పూరిల్లు భారీ వర్షాలు పేదలను అతలాకోతలం చేశాయి ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కుక్కునూరు మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పేరాల లక్ష్మయ్య పెద్ద పున్నయ్యకు చెందిన ఇల్లు నేలమట్టం అయ్యాయని బాధితులు తెలిపారు అధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు

## పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి సేవలు అమూల్యం.

**జిల్లా కలెక్టర్ కోయ హర్ష పేషెంట్ లు.**

**క్రిటికల్ పరిస్థితిలో ఉన్నప్పటికీ ధైర్య సాహసాలతో ఆపరేషన్లు చేస్తున్న సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్**



మంథని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి లోని మాతా శిశు ఆసుపత్రి సేవలు పకడ్బందీగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .గురువారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో ఇటీవల సిజేరియన్ ఆపరేషన్లు సక్రమంగా జరిపి తల్లి బిడ్డ ప్రాణాలు రక్షించడంలో డాక్టర్ల పాత్ర చాలా అమూల్యమైనదని అన్నారు. దొంగతుర్తి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన మౌనిక భర్త సంపత్ కుమార ఆగస్టు 24వ తేదీన పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో రక్తకణాలు 70 వేల తో అడ్మిట్ అవగా పేషెంట్ కు కావలసిన అన్ని జాగ్రత్తలు ప్లేట్లెట్స్లు. స్మా ట్రాన్స్ ఫ్యూజ్ చేసి 25 వ తేదీన ఆపరేషన్ చేయడం జరిగిందని ఈ ఆపరేషన్ లో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. అలాగే పెద్దపల్లి కి చెందిన లిక్లిష్ట పరిస్థితులలో ఆపరేషన్ చేసినప్పుడు తీవ్ర రక్తస్రావం జరిగిందని దీంతో వెంటనే డాక్టర్ల బృందం అప్రమత్తమై మూడు యూనిట్ల బ్లడ్ పేషెంట్ కు అందించారని పేషెంట్ తెల్ల రక్త కణాలు 30 వేల స్థాయికి చేరి ప్రమాదకరంగా ఉన్నప్పుడు మాతా శిశు వైద్యులు అందరూ ఒక టీం గా ఏర్పడి పేషంట్ కి సెప్సిస్ తగ్గించడం జరిగిందని దీంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. మరియు లిమేడే స్వాతిలి గ్రామం గంగారం హైబీపీతో ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా 9 నెలల కాన్పుతో ఈ పేషెంట్ కి హై రిస్క్ ఉన్నందున తగిన చికిత్స చేసి ఆపరేషన్ చేశారని స్వాతికి 4.6 కేజీల బిడ్డ జన్మించడం విశేషమని ఈ మూడు ఆపరేషన్లు విజయవంతంగా జరిగించిన మాతా శిశు ఆసుపత్రి డాక్టర్లను, డి. సి.హెచ్.ఎస్ డాక్టర్ శ్రీధర్ డిఎంహెచ్వో డా.ప్రమోద్ కుమార్ ను కోయ శ్రీహర్ష అభినందించారు

## తెలంగాణ రాష్ట్రంలో రాగల నాలుగు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు



వాజేడు (ప్రశ్న న్యూస్ ) ఉరుములు పిడుగులతో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. ముఖ్యంగా ములుగు జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భూపాలపల్లి జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదవుతుందని ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది. నేడు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని దీనితో పాటు ద్రోని ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ ఎత్తున వర్షాలు నమోదు అవుతాయని తెలియజేస్తున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయటకి రాకూడదని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని పశు కాపర్లు వాగులు వంకలు దాటరాదని వచ్చే నాలుగు రోజులపాటు చాలా జాగ్రత్తగా ఇళ్లల్లోనే ఉండడం మంచిదని అత్యవసర హాస్పటల్లో వైద్య చేయించుకొనుటకు తప్ప బయటికి వెళ్లడం సరి కాదని చిన్నపిల్లల్ని ఇంట్లో నుండి బయటకు పంపించకూడదు ఎందుకంటే కుంభవృష్టి లాగా కురుస్తున్న భారీ వర్షాలకు కరెంటు స్తంభాల నుండి దగ్గర్లో ఉన్నటువంటి నీటి గుంటల్లో కరెంటు సప్లై అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## పోతాయిపల్లి స్కూల్ ఉపాధ్యాయులను సన్మానించిన హైమారెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురువారం మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని పొతాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను మహిళా శక్తి మై వాయిస్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ కార్యదర్శి హైమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హరిబాబు అతిథిగా పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి హైమారెడ్డితో పాలు కౌన్సిలర్ హరిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్, మహిళా ఉపాధ్యాయురాళ్లు మనోహర, సంధ్యతో పాటు పలువురిని హైమారెడ్డి, కౌన్సిలర్లు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. హైమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం అందించడమే గురువుల యొక్క ప్రధాన కర్తవ్యమని, ఎంతో మంది విద్యార్థులకు చదువు, సంస్కారాలు నేర్పిస్తూ వారు జీవితాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. అందువల్లనే గురువులను గౌరవించుకోవడం మన కనీస ధర్మం అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ అంబటి, మహిళా శక్తి వ్యవస్థాపకులు, మహిళా శక్తి సభ్యులు మాధవి, రజనీ, నగేష్, విధ్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా హెచ్ఎం పల్ల రఘునాథ్

**-మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పల్ల రఘునాథ్ ఎంపికయ్యారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ పురస్కార అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు హాజరై డిఈఓ విజయ కుమారితో కలిసి నిజాంపేట్ హెచ్ఎం పల్ల రఘునాథ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేసి అభినందించారు. అదేవిధంగా పలువురు ఉపాధ్యాయులను కలెక్టర్ మొమెంటోలు అందజేసి అభినందించారు. హెచ్ఎం పల్ల రఘునాథ్ పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి కోసం చేపట్టిన కార్యక్రమాలు, సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నారు.

## మట్టిలో మాణిక్యాన్ని తిసే వారే ఉపాధ్యాయులు నిజమైన నిర్మాత



నిజామాబాద్(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిజిహెచ్ నిజామాబాదులో జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ విద్యార్థులు జూనియర్ డాక్టర్లు, విద్యార్థులు, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలను తెలిపారు. ఇంజనీర్లను డాక్టర్లను పోలీసులను తయారు చేసేది ఒక ఉపాధ్యాయుడు కాబట్టి మనందరికీ పూజలు మహనీయులు అయినటువంటి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినని గ్రామ ప్రజలతో టీచర్స్ డే గా ప్రకటించి సంబరాలు జరుపుకుంటున్నారు. మనమందరం ఆయన్ని ఆదర్శంగా తీసుకొని మనకున్న కర్తవ్యం సరిగా నిర్వహించి సొంత టైములో దేశానికి కొంచమైనా సాయం చేయాలని ఆమె అన్నారు.

## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది గురువులే

**-కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి వారిని భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దేది కేవలం గురువులేనని, విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ అన్నారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాచుపల్లిలోని ప్రైమరీ, జడ్పీ హైస్కూల్, రాజీవ్‌గాంధీనగర్, సాయినగర్, ఇందిరా నగర్ కాలనీల్లోని పాఠశాలల్లో గల మొత్తం 80 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండే విద్యార్థుల్లో అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగింపజేసి చదువుతో పాటు సంస్కారం నేర్పించి మంచి విజ్ఞానవంతులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతారని, గురువులు అందించే సేవలు నిజంగా వెలకట్టలేనివని కొనియాడారు. నిరుపేదలైనప్పటికీ ప్రతీ ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గత పదేళ్లుగా ఉపాధ్యాయ దినోత్సవం రోజున కార్పొరేటర్ ఆగం పాండు తామందరినీ సన్మానిస్తున్నారని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ టీచర్లు, విద్యావాలంటీర్లు ఉన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ధర్పల్లి(ప్రశ్నన్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని శ్రీ మేధా హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మదన్ సురేష్ మాట్లాడుతూ అమ్మా నాన్న ల తర్వాత గురువు స్థానం చాలా విలువైనది అని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మేధ హైస్కూల్ ప్రిన్సిపాల్ జయరెడ్డి , రమాదేవి, శృతి, సోనీ, స్రవంతి, అనీషా,రాసగ్న, జ్యోతి, రిషిక, మౌనిక, కీర్తన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్పల్లి చెరువు నిండిన సందర్భంగా ప్రత్యేక పూజలు

**ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని చెరువు నిండిన సందర్భంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పెద్ద చెరువు ఒక్క రోజులో నీటితో నిండడం ఆషామాసి కాదు అని ఆయన అన్నారు.వీడిసి సభ్యులందరు కలిసి గుట్టల్లో వర్షం పడితే వచ్చే నీరు పక్కకి పోకుండా చర్యలు తీసుకొని మాటు కాలువను విడీసీ కమిటీ సభ్యుల కష్ట ఫలమే ఇది అని ఆయన అన్నారు. ఒక్కరోజులో ఇంత చెరువు నిండడం చరిత్రలో లేదు ఆయకట్టు రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు రైతులకు రెండు పంటలు పండుతాయి చాలా సంతోషంగా ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు మాటు కాలువను చూస్తూ గమనిస్తూ తగిన చర్యలు తీసుకుని నందు మూలంగా ఒకే రోజు చెరువు నిండడం చాలా సంతోషమని అన్నారు.

## సమయపాలన పాటించకుండా కాలయాపన చేస్తున్న వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలి

**- గురుకుల, సంక్షేమ హాస్టల్స్, కేజీబీవీ విద్యార్థులకు విష జ్వరాల నుండి కాపాడాలి**

**- ఎ.ఐ.ఎస్.ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎ.ఐ.ఎస్.ఎఫ్ అధ్వర్యంలో గురుకుల, సంక్షేమ హాస్టల్, కేజీబీవీ లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి వర్షాలు పడటం వలన జిల్లా వ్యాప్తంగా గురుకుల, సంక్షేమ హాస్టల్స్, కేజీబీవీ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు విష జ్వరాలు వస్తున్నాయి కాబట్టి వెంటనే అధికారులు స్పందించి విద్యార్థులకు హాస్టల్స్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచాలని దాంతోపాటు విద్యార్థులకు అవసరమైనటువంటి మంచినీటి సౌకర్యం దాంతో పాటు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని కోరడం జరిగింది. ఇప్పటి ఉన్న పరిస్థితుల్లో ఏఎన్ఎం, ఆర్.ఎం.పి డాక్టర్లు 24 గంటల పాటు విద్యార్థులకు అందుబాటులో ఉండేటట్టుగా చూడాలని అన్నారు. హాస్టల్ వార్డెన్ జిల్లా వ్యాప్తంగా సమయపాలన పాటించకుండా కాలయాపన చేస్తున్న వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని దాంతో పాటు మెనూ పాటించని వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమాలో ఎ.ఐ.ఎస్.ఎఫ్ నిజామాబాద్ నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ, నాయకులు శివాజీ, స్వామి పాల్గొన్నారు

# నకిలీ సర్టిఫికెట్ల దందా

**వరంగల్ :** కాసులు ఇస్తే చాలు కులం ఆదాయం, నివాసం, ఫ్యామిలీ మెంబర్, డిపెండెంట్, మనీ లెండరింగ్ సర్టిఫికెట్లు. ఎనీ సర్టిఫికేట్ చిటికెలో అందిస్తున్న నకిలీ ముఠా గుట్టు రట్టైంది. ఫేక్ సర్టిఫికేట్స్ ఛలామణి చేస్తున్న నిందితులను అరెస్ట్ చేశారు పోలీసులు. ఎలాంటి సర్టిఫికెట్ అయినా సరే.. ఆ కేటుగాళ్లకు చేయి తడిపితే నిమిషాల్లో సర్టిఫికెట్ జారీ చేస్తారు. నకిలీ సర్టిఫికెట్ల తయారీలో వాళ్లకు వాళ్ళే సాటి. ఒకటి కాదు రెండు కాదు 650 కి పైగా నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసి రెవెన్యూ అధికారులకు షాక్ ఇచ్చిన కేటుగాళ్లు ఇప్పుడు కటకటాల పాలయ్యారు. ఆ భాగోతం ఎలా బయటపడింది..? ఆ 420 గాళ్లను ఏం చేశారు..?నకిలీ సర్టిఫికెట్ల బాగోతం వరంగల్ ను షేక్ చేసింది.. ఓ ముఠా ఏకంగా తహసిల్దార్ సంతకంతో పాటు నకిలీ స్టాంపులు తయారు చేయించి, ఇంటి నుండే సర్టిఫికెట్లు జారీ చేశారు. ఈ కేటుగాళ్లు జారీ చేసిన నకిలీ సర్టిఫికెట్ల భాగోతం తెలియక సర్టిఫికెట్ రెన్యూవల్ కోసం తహసిల్దార్ కార్యాలయానికి ఓ బాధితుడు వెళ్ళగా అసలు భాగోతం బయట పడింది. నకిలీ అని గమనించిన వరంగల్ తహసీల్దార్ మట్వాడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తీగలాగితే డొంక కదిలింది. ప్రధాన సూత్రదారి తోపాటు ఇప్పటివరకు ఎనిమిది మంది అరెస్టు అయ్యారు.వరంగల్ నగరంలోని ఎల్లంబజారుకు చెందిన సతీష్ అనే యువకుడు ఈ బట్టేబాజ్ భాగవతంలో కీలక పాత్రదారుడుగా పోలీసులు గుర్తించారు. కొంతమంది తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బందితో మిలాఖత్ అయి నకిలీ సర్టిఫికెట్ల దందాకు తెర లేపాడు. కాసులు ఇస్తే చాలు కులం ? ఆదాయం, నివాసం, ఫ్యామిలీ మెంబర్, డిపెండెంట్, మనీ లెండరింగ్ సర్టిఫికెట్లు ఇలా నకిలీ సర్టిఫికెట్ల తయారుచేసి ఐదు పదివేల రూపాయలకు విక్రయించినట్లు పోలీసుల విచారణలో తేలింది.కొన్ని సంవత్సరాలుగా ఈ దందా విచ్చలవిడిగా సాగుతూన్నప్పటికీ, రెండు రోజుల క్రితం రెన్యువల్ కోసం వెళ్తే భాగోతం బయటపడింది. బాలాజీనగర్‌కు చెందిన యువకుడు ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించాలనుకున్నాడు. ఇందుకు గతంలో ఎల్లంబజార్‌కు చెందిన సతీష్ వద్ద మనీ లెండరింగ్ కోసం సర్టిఫికెట్ అవసరం ఉండగా 5000 తీసుకొని సర్టిఫికెట్ ఇచ్చాడు. ఆగస్టు నెలలో సర్టిఫికెట్ గడువు ముగియడంతో రెన్యువల్ కోసం వరంగల్ తహసిల్దార్ ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తు తీసుకున్న వరంగల్ మండల తహసిల్దార్ ఇక్బాల్ అది నకిలీదని తన సంతకం కాదని గుర్తించారు. ప్రభుత్వ స్టాంపు కూడా తప్పుగా ఉందని గమనించి మట్వాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.తాను గత సంవత్సరం పని చేసినప్పుడు ఎవరికి కూడా మనీ లెండరింగ్ సర్టిఫికెట్లు ఇవ్వలేదని అది నకిలీ కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదే కాకుండా చాలామంది వద్ద డబ్బులు తీసుకొని నకిలీ సర్టిఫికెట్లు జారీ చేశారని వారందరిపై చర్య తీసుకోవాల్సిందిగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తహసిల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు తీగ లాగితే డొంక కదిలింది. ఇప్పటివరకు 640 నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

అవసరాన్ని బట్టి ఒక్కో సర్టిఫికెట్‌కు ఐదు వేల రూపాయల వరకు వసూలు చేసినట్లు గుర్తించారు.తహసిల్దార్ సంతకాన్ని, ప్రభుత్వ ముద్రను ఫోర్జరీ చేసి నకిలీ ఆదాయం, డిపెండెంట్, ఫ్యామిలీ మెంబర్, మనీ లెండరింగ్ సర్టిఫికెట్లు, వివిధ విలువైన సర్టిఫికెట్స్ క్షణాల్లో జారీ చేసినట్లు గుర్తించారు. నకిలీ సర్టిఫికెట్ల స్కామ్‌లో ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాత్రధారులుగా ఈ ఇంత పెద్ద భాగోతం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ సర్టిఫికెట్స్ తయారు చేయడానికి సహకరించిన డిటిపి, స్టాంపు వెండర్, సంతకం ఫోర్జరీ, దళారి, నకిలీ సర్టిఫికెట్లు తీసుకున్న వారితో సహా ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఏసీపీ నందిరామ్ నాయక్ తెలిపారు.

## వరద బాధితులకు వైద్య సేవలు



**ఖమ్మం** హెటిరో సంస్థల, సింధు హాస్పిటల్స్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు సింధు హాస్పిటల్స్ బృందాలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య సేవలను ప్రారంభించారు.వరద బాధితుల సహాయార్థం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కి కోటి రూపాయల చెక్కును పార్థసారధి రెడ్డి అందించారు.ఉభయ తెలుగు రాష్ట్రాలలో వరద బాధితుల సహాయార్థం రాష్ట్రానికి కోటి రూపాయలు చొప్పున విరాళంగా పార్థసారధి రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా..పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో ప్రకృతి విలయంతో పేద ప్రజలు నిరాశ్రులయ్యారన్నారు.ఈ ప్రాంత వాసిగా నా వంతుగా సహాయం అందించడం నా బాధ్యతగా భావించనన్నారు.మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతు..ఖమ్మం జిల్లా వాసులకు, మన జిల్లాకు ఏ విపత్తు, ఏ ఆపద సంభవించిన నేను ఉన్నానంటూ పార్థసారధి రెడ్డి ఆపన్న హస్తం అందిస్తున్నారాన్నారు. గతంలో కూడా ఖమ్మం జిల్లాకు వరదలు సంభవించినప్పుడు అప్పటి కలెక్టర్ కి కోటి రూపాయలు విరాళం ఇచ్చిన సంగతి అట్లాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రాంతాలలో వరదలు సంభవించినప్పుడు అక్కడ కలెక్టర్ కి కూడా రూ. కోటి రూపాయలు విరాళం అందజేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం కూడా గత కొద్ది రోజులలో ఖమ్మం మరియు పాలేరు ప్రాంతాలను అతలాకుతలం చేసిన తుఫాను ప్రాంతవాసుల సహాయార్థం ఈరోజు ఒక కోటి రూపాయలు విరాళం కలెక్టర్ సంతోషంగా ఉందన్నారు. అలాగే వారు, వారి కుమార్తె జ్ఞాపకార్థం అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునికంగా హైదరాబాదులో నిర్మించిన సింధు హాస్పిటల్ వైద్య బృందాలను, మందులను కలెక్టర్ కి అందుబాటులో ఉంచి వరద ప్రాంతాల్లో వచ్చే వ్యాధులను అరికట్టే విధంగా కూడా వారి వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు ప్రతి రాష్ట్రానికి కోటి రూపాయలు చొప్పున రెండు కోట్ల రూపాయలను విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు.

## వరద బాధితులను ఆదుకోవడం అభినందనీయం

**బాపట్ల** వరద బాధితులను ఆదుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. వరద బాధితులకు అత్యవసర సహాయం కింద రూ.10 లక్షల విరాళాన్ని సింథిటి మిర్చి ఫ్యాక్టరీ యాజమాన్యం గురువారం అందించింది.
కొరిశపాడు మండలం మేదరమెట్లలోని సింథిటి మిర్చి ఫ్యాక్టరీ సీనియర్ మేనేజర్ అబ్దుల్ సలీం జిల్లా కలెక్టర్ వెంకట మురళిని కలిసారు. కొల్లూరు మండలం ఎండిఓ కార్యాలయంలో రూ.పది లక్షల చెక్కును కలెక్టర్ కు అందజేశారు. వరద బాధితులను ఆదుకోవడానికి సంస్థలు ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. మరో రూ.90 లక్షలు ఇవ్వడానికి ఫ్యాక్టరీ యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని అబ్దుల్ సలీం చెప్పారు.

## ఎంజి కార్ల షోరూమ్‌లో అగ్ని ప్రమాదం

**గన్నవరం** గూడవల్లి మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న ఎంజి కార్ల షోరూంలో అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని ప్రమాదంనికి కారణమైన వీడియోలు తీస్తున్న సందర్భంలో మీడియాపై యాజమా?యం జులుము ప్రదర్శించింది. వీడియోలు తీస్తున్న విలేకరుల ఫోన్ లాక్కొని బెదిరింపులకు దిగింది.

## అరెస్ట్ భయంతో అజ్ఞాతంలో వైసీపీ నేతలు

**హైదరాబాద్ :** వైఎస్ఆర్‌సీపీకి చెందిన ముఖ్య నేతలు అజ్ఞాతంలోకి వెళ్లారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడి, చంద్రబాబునాయుడు ఆఫీసుపై దాడి వ్యవహారంలో వీరంతా నిందితులుగా ఉన్నారు. హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించగా.. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని చేసుకున్న విజ్ఞప్తులు కూడా మన్నించలేదు. దీంతో పోలీసులు వారందర్నీ అరెస్టు చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నందిగరం సురేష్ హైదరాబాద్ పారిపోవడంతో వెంటనే ఆయన ఆచూకీ తెలుసుకుని అరెస్టు చేసి తీసుకు వచ్చారు. మిగతా వారి కోసం ప్రత్యేకబృందాలు గాలింపులు చేపడుతున్నాయి.
టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిన్నామొన్నటి వరకూ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా పని చేసిన లేళ్ల అప్పిరెడ్డి , దేవినేని అవినాష్ కీలక వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాలు, కాల్ డేట్ ద్వారా గుర్తించారు. వీరిని అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేసుకున్నారు. దీంతో పోలీసులు అరెస్టు చేయలేదు. కోర్టు నిర్ణయం కోసం ఎదురు చూశారు. ఈ మధ్యలో దేవినేని అవినాష్ దుబాయ్ వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. లుకౌట్ నోటీసు జారీ చేయడంతో ఆయన ప్రయాణానికి అంగీకరించలేదు. ఇప్పుడు దేవినేని అవినాష్ ఫోన్ స్విచ్చాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లారు. అప్పిరెడ్డి ఆచూకీ కూడా తెలియడం లేదు. వీరి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. మరో వైపు చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి కేసులో నిందితడిగా ఉన్న జోగి రమేష్ కు కూడా ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు.. అరెస్టు నంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. దాంతో ఆయన కూడా అరెస్టు భయంతో కనిపించకుండా వెళ్లారు. ఫోన్ స్విచ్చాఫ్ చేసి ఉంది. దీంతో పోలీసులు ఆయన అనుచరుల కోసం గాలిస్తున్నారు. చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లిన వారిని సీసీ టీవీ ఫుటేజీల్లో గుర్తించి నిందితులుగా చేర్చారు. వారందర్నీ ఇవాళో రేపో అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు.. ఇప్పుడు అరెస్టుల నుంచి తప్పించుకుంటే ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టి వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని అనుకుంటున్నారు. ఆ పిటిషన్ దాఖలు చేసి విచారణ జరిగే వరకూ అజ్ఞాతంలో ఉంటే.. అరెస్టు నుంచి తప్పించుకోవచ్చని భావిస్తున్నారు. అందుకే వారంతా అజ్ఞాతంలోకి వెళ్లారని అంటున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో తల దాచుకున్న వీరు.. పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులతో టచ్ లో ఉండి.. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరో వైపు వీరి పూర్తి కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు దొరికితే అరెస్టు చేసేందుకు సిద్ధమయ్యారు.

## సత్యవేడు ఎమ్మెల్యే సస్పెండ్

**విజయవాడ :** : లైంగిక వేధింపుల వివాదంలో ఇరుక్కున్న సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసు?కన్నారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశం పెట్టిన ఓ మహిళ.. సత్యవేడు ఎమ్మెల్యేతో ఏకాంతంగా ఉన్న దృశ్యాలు బయట పెట్టారు. తనను వేధించి లోబర్చుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే తీరును తీవ్రంగా పరిగణించిన హైకమాండ్.. సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.లైంగిక వేదింపులు చేసిన మహిళ కూడా టీడీపీకి చెందిన కార్యకర్తనేని చెబుతున్నారు. సొంత పార్టీ చెందిన మహిళా కార్యకర్తల్ని లైంగికంగా వేధించడాన్ని తెలుగుదేశంపార్టీ హైకమాండ్ సీరియస్ గా తీసుకుంది. ముందు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని విషయం తెలిసిన వెంటనే టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు?నాయుడు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. వివరణ అయినా .. సస్పెండ్ చేసిన తర్వాతనే తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు వెంటనే పల్లా శ్రీనివాసరావు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలను కోనేటి ఆదిమూలం ఖండిస్తున్నారు. మహిళ హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ పెట్టిన వెంటనే.. కొన్ని మీడియా సంస్థలు? ఆయనను సంప్రదించాయి. తెలుగుదేశం పార్టీ నేతలే తనపై కుట్ర చేశారని ఆయన ఆరోపించారు. నిజానికి ఆయన తెలుగుదేశం పార్టీ తరుపనే గెలిచినా.. గత ఎన్నికల ముందు వరకూ వైసీపీలో ఉన్నారు. టిక్కెట్ రాకపోవడంతో టీడీపీలో చేరారు. టీడీపీ ఆయనకు టిక్కెట్ ఇచ్చింది. మూడు వేల ఓట్ల స్వల్ప తేడాతో ఆయన రెండో సారి విజయం సాధించారు. అంతకు ముందు రెండు సార్లు వైసీపీ తరపున పోటీ చేశారు. 2019లో వైసీపీ తరపున గెలిచారు. ఆయన టీడీపీలో చేరడం.. సత్యవేడు స్థానిక టీడీపీ నేతలకు ఇష్టం లేకపోయింది. ఆయనకు వ్యతిరేకంగా పని చేశారన్న ప్రచారం ఉంది. ఇప్పుడు వాళ్లే తనపై కుట్ర చేశారని అంటున్నారు. అంటే టీడీపీ నేతల మధ్య ఆధిపత్య పోరాటంతోనే ఈ వివాదం బయటకు వచ్చిందని తెలుస్తోంది. పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లుగా తెలియడంతో కోనేటి ఆదిమూలం అజ్ఞాతంలోకి వెళ్లారు. ఫోన్ స్విచ్చాఫ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన మహిళ.. కుటుంబాన్ని చంపేస్తానని బెదిరించి లొంగ దీసుకున్నారని ఆరోపించారు. పెన్ కెమెరా పెట్టుకుని రికార్డు చేశానని చెప్పారు. కొన్ని ప్రైవేటు వీడియోలు కూడా రిలీజ్ చేశారు. అందలో కోనేటి ఆదిమూలం శృంగారం దృశ్యాలు స్పష్టంగా ఉన్నాయి.

## నా భర్త చాలా మంచోడు

సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పై వచ్చిన లైంగిక ఆరోపణలను ఆయన కుటుంబ సభ్యులు తప్పుబట్టారు. గురువారం ఆదిమూలం భార్య గోవిందమ్మ మాట్లాడుతూ.. 'నా భర్త అలాంటివాడు కాదు. రాజకీయంగా ఎదుర్కోలేక కుట్రపూరితంగానే ఇలాంటి అబండాలు వేస్తున్నారు. నా భర్త నలుగురు పిల్లలు తండ్రి. ఈ వయస్సులో ఇలాంటి పనులు ఎలా చేస్తారు? బాధ్యత గల ఒక తండ్రిగా బిడ్డలను పెంచి పెళ్ళిళ్ళు చేసారు. ఏ ఒక్కరి దగ్గర ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోరని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఆయన అందరికీ సహాయపడ్డారు. నలుగురికీ మంచి చేసే తత్వం ఉన్న వ్యక్తి నా భర్త ఆదిమూలం. అతని ఎదుగుదలను ఓర్వలేక కుట్రపూరితంగా అతని రాజకీయ భవిష్యత్తును దెబ్బతీయాలని కొందరు టీడీపీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా నా భర్త కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు'ఇంకా ఆమె ఈ విధంగా మాట్లాడారు.. 'రెండవ సారి ఎమ్మెల్యేగా గెలవడంతో జీర్ణించుకోలేని కొందరు ఇలాంటి విష ప్రచారం చేస్తున్నారు. అందుకే తెరవెనుక కుట్రలు చేస్తున్నారు. ప్రస్తుతం నా భర్త ఆరోగ్య పరిస్తిథి సరిగాలేదు. నిన్న రాత్రి చికిత్స కోసం చెన్నైకి వెళ్లారు. అక్కడ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియోలన్నీ ఫేక్. నకిలీ వీడియోలు. నామినేటెడ్ పదవులు కోసమే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు. ఓటు వేయని వారు కూడా పదవుల కోసం ఇలాంటి పనులు చేస్తున్నారని.. ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదిమూలం కొడుకు సుమన్, భార్య గోవిందమ్మ, కూతుళ్లు, అల్లుడు జాన్ కెనడీ మాట్లాడారు.

## శ్రీసప్తముఖ మహాశక్తి గణపతి విగ్రహాం

**హైదరాబాద్** హైదరాబాద్‌లో వినాయకచవితి రోజు కొలువుదీరనున్న ఖైరతాబాద్ గణనాథుడి విగ్రహం పనులు పూర్తి అయ్యాయి. అదే ప్రదేశంలో విగ్రహాన్ని తయారు చేసిన సంగతి తెలిసిందే. సెప్టెంబరు 7న వినాయక చవితి సందర్భంగా గణనాథుడికి తొలి పూజ జరగనున్న సంగతి తెలిసిందే. అందుకు ఇంకా రెండు రోజుల సమయం మాత్రమే ఉంది.

విగ్రహం పనులు ఎప్పుడో పూర్తి కాగా.. రంగులు అద్దడం కూడా కళాకారులు పూర్తి చేశారు. ఆఖరి ఘట్టంగా గణనాథుడి కళ్లను నేడు రూపొందించారు. విగ్రహంపైన నేత్రాలను శిల్పి రాజేందర్ తీర్చిదిద్దారు. ఈ ఏడాది 70 అడుగుల ఎత్తులో బడా గణేష్ దర్శనం జరగనున్న సంగతి తెలిసిందే.ఈసారి 70 అడుగుల ఎత్తైన శ్రీసప్తముఖ మహాశక్తి గణపతి విగ్రహాన్ని ఖైరతాబాద్‌లో ప్రతిష్ఠించనున్నారు. ఖైరతాబాద్ విగ్రహం నెలకొల్పి ఈ ఏడాదికి 70 ఏళ్లు నిండనున్నాయి. అందుకని 70 అడుగుల విగ్రహాన్ని ఈసారి ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహ ప్రధాన శిల్పి చిన్నస్వామి రాజేందర్ నేతృత్వంలో దాదాపు 200 మంది కార్మికులు ఈ 70 అడుగుల విగ్రహాన్ని పూర్తి చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు ప్రధాన శిల్పి స్వామివారికి నేత్రాలంకరణ చేశారు. ఇక మొత్తం విగ్రహ పనులు పూర్తి కావడంతో చుట్టూ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన కర్రలను కూడా తొలగిస్తామని ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్ రాజ్ వెల్లడించారు.

### రేవంత్ రెడ్డికి ఆహ్వానం

ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పూజలకు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లిన వారు వినాయక నవరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్చకులు ఆశీర్వచనం అందించారు.

### భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే ద్వారా ఆహ్వానం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును ఖైరతాబాద్ ఎమ్మెల్యే, ఉత్సవ కమిటీ చైర్మన్ దానం నాగేందర్ ఆహ్వానించారు. ఖైరతాబాద్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రజాభవన్ లో పూజారులు, ఉత్సవ మండలి సభ్యులతో కలిసి ఆయన డిప్యూటీ సీఎంను ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఉత్సవాలకు కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరు కావాలని డిప్యూటీ సీఎంను వారు కోరారు.

## కొత్త ఆవిష్కరణలతో జీవితాలు

**హైదరాబాద్ :** కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయని.. సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐ రోడ్ మ్యాప్ ఆవిష్కరించారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టే చర్యలను పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. కొత్త ఆవిష్కరణలు ఆశలతో పాటు భయాన్ని తీసుకొస్తాయని.. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదని అన్నారు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశామని.. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుందని చెప్పారు. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోందని పేర్కొన్నారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దామని అన్నారు.'సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదు. మొదటి రైలు, ఇంజిన్ ఆవిష్కరణ తరువాత ప్రపంచం పూర్తిగా మారింది. విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపమే మారిపోయింది. ఇదే క్రమంలో కరెంటు, బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్.. ఇలా ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయి. ఆధునిక సాంకేతికతతో ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ వాడడం మన తరం చేసుకున్న అదృష్టం. ఇవాళ ప్రపంచ సాంకేతిక రంగంలో వచ్చిన అత్యుత్తమ ఆవిష్కరణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొంత భయం నెలకొంటుంది. అది మన జీవితాన్ని ఎలా మెరుగుపరుస్తుంది.. అదే సమయంలో ఉద్యోగాలు పోతాయా భయం ఉండటం సహజం. దేశ చరిత్రను పరిశీలిస్తే.. గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయాం. భారతదేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే.. హైదరాబాద్ సిటీలా మరే సిటీ పరిశ్రమల ఏర్పాటుకు సంపూర్ణంగా సిద్ధంగా లేదు. ఇందుకు సంబంధించిన సవాళ్లను స్వీకరించడమే కాదు. భవిష్యత్తును సృష్టిస్తాం. హైదరాబాద్‌ను ఏఐ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సు నిదర్శనం. సిటీ ఆఫ్ ది ఫ్యూచర్‌కి మీ అందరికి స్వాగతం.' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.ఏఐలో పట్టు సాధించబోతున్నామని.. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. డీప్ ఫేక్ లాంటి ఘటనలు జరగకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని.. ప్రపంచ స్థాయి యూనివర్శిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. రాబోయే 2 రోజులు హెచ్ఐసీసీ వేదికగా ఏఐపైనా చర్చలు,స సెమినార్లు ఉంటాయని అన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**- పోషణ మాసం సందర్భంగా గృహ సందర్శనలు**

**- జగిత్యాల సిడిపిఓ మమత**



**జగిత్యాల :** తల్లిపాల ద్వారానే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జగిత్యాల సిడిపిఓ మమత అన్నారు పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్, గాంధీనగర్, అమీనాబాద్ అంగన్వాడి కేంద్రాల పరిధిలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో గురువారం గృహ సందర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ మరియు మ్యామ్ (తక్కువ బరువు) గర్భవతులు, బాలింతలు,పిల్లల ఇంటింటికి వెళ్లి గర్భవతులు తీసుకోవలసిన ఆహారము, ఆరోగ్యము, ముర్రు పాల ప్రాముఖ్యత, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ, ప్రతి రోజు ఆహారంలో తీసుకోవాల్సిన ఆకుకూరలు, కూరగాయల గురించి సిడిపిఓ వివరించారు. బాలింతలు తమ బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లి తన ఆహారంలో రోజు పప్పు దినుసులు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని వివరించారు. తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని, పిల్లలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఇమ్యూనిటీ పవర్ ఎక్కువగా ఉంటుందని, తల్లికి వచ్చే రొమ్ము క్యాన్సర్ నుండి నివారించ వచ్చని తెలిపారు.అదేవిదంగా బిడ్డకు బిడ్డకు ఎడం ఏర్పడుతుందని, తల్లిపాలలో నీటి శాతం ఎక్కువగా ఉన్నందున ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. శ్యామ్ మామ్ పిల్లల ఇండ్లను సందర్శించి వారికి బిడ్డ యొక్క పెరుగుదల గ్రోత్ కార్డ్స్ ద్వారా వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే బాలామృతం ప్లస్సు తప్పనిసరిగా పిల్లలకు తినిపించడంతోపాటు ఇంటిలోని ఆహారం కూడా ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధ, ఆశా వర్కర్ సునీత, అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, హరిప్రియ, గర్భవతులు బాలింతలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి నగర్, జగనన్న కాలనీల్లో హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా ఆస్థాన లంగర్ ఖానా అన్నదానం

### - కార్యక్రమంలో పాల్గొని స్వయంగా అన్నదానం చేసిన హోం మంత్రి అనిత

**కొండపల్లి** కొండపల్లి పట్టణ పరిధిలోని శాంతి నగర్, జగనన్న కాలనీలో బుడమేరు వరద బాధితులకు హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా ఆస్థాన లంగర్ ఖానా నిత్య అన్నదాత అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో గురువారం మూడు వేల మందికి అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం లో ముంపు ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చిన హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని స్వయంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధితులకు వేల మందికి ఆత్మీయంగా రుచికరమైన విందు ఆహారం అందిస్తున్న అల్తాఫ్ బాబా అభినందనీయులన్నారు. మునుపెన్నడూ చూడని బుడమేరు, కృష్ణానది వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు దాతలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్ బాబా కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్‌లో నిమగ్నమై విధులను నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల** క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్‌లో నిమగ్నమై విధులను నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి ఎబివిపి జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ కోరారు. ఈ సందర్భంగా మాడవేణి సునీల్ మాట్లాడుతూ క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్‌లో భాగస్వాములై విధులను నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ఆ ఉపాధ్యాయుల వైఖరి దారుణమని ఆయన అన్నారు. విద్యాబుద్ధి నేర్పాల్సిన ఉపాధ్యాయులు, అధిక సంపాదన కోసం విధులను మర్చిపోయి ఈ అక్రమ వ్యాపారంలో నిమగ్నమవడం శోచనీయమని తెలిపారు.ఎన్నికల విధులను కూడా నిర్వహించకుండా, స్వాతంత్ర్య దినోత్సవం రోజున కూడా జాతీయ పతాకాన్ని ఎగరవేయకుండా విదేశీ యాత్రలు చేస్తున్న ఉపాధ్యాయులపై విద్యాశాఖాధికారి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.

ఈ వ్యాపారంలో విదేశాలకు వెళ్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వడం కూడా చట్టరీత్యా నేరమేనని అన్నారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రతీ ఉన్నతాధికారిని విచారించాలని, ముఖ్యంగా విదేశీ యాత్రలకు అనుమతులు ఇచ్చిన సంబంధిత ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, విద్యాశాఖాధికారిని విచారణ చేపడితే మరిన్ని వివరాలు తెలుస్తాయి అన్నారు.

పేద విద్యార్థులుండే వసతి గృహాల్లో మంచి భోజనం, వసతి, మౌళిక సదుపాయాలు అందించాల్సిన వసతి గృహ అధికారులు కూడా ఈ అక్రమ వ్యాపారంలో పడి వసతి గృహాలను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందుల పాలవుతున్నారనిపేద పిల్లలు బడుల్లోకి భవిష్యత్తు పై ఎంతో ఆశతో వస్తుంటే మాస్టార్లు ఎప్పటికీ మా గుండెల్లో నిలిచిపోయే స్టార్లు అనుకోవాల్సింది పోయి, క్రిప్టో మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్టార్లు గా మారడం సిగ్గుచేటు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జోనల్ ఇంచార్జ్ రాపాక నిఖిల్ , జస్వంత్, రోషన్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## భారీనష్టం మిగిల్చిన వర్షం

**డోర్నకల్** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం డోర్నకల్ నియోజక వర్గంలో బారి నష్టాన్ని మిగిల్చింది. జిల్లాలో 38 వేల ఎకరాల పంట నష్టం జరిగినట్టుగా అధికారులు అంచనా వేశారు. సుమారు 40 కుటుంబాలకు సంబంధించిన ఇండ్లు కూలిపోయి నిరాశ్ర యులుగా మిగిలి పోయారు. వందల కొద్దీ పశువులు వరదలో కొట్టుకొనిపోయాయి. సుమారు 200ఎకరాల వ్యవసాయ భూములు కోతకు గురవడం భవిష్యత్తు లో పంటకు ఉపయోగ పడకుండా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజక వర్గంలో నీ పురుషోత్తమా యా గూడెం,బాల్ని ధర్మారం,చిన్న గూడూరు,మల్కల పల్లి శివారులోని బ్రిడ్జి లు పూర్తి స్థాయిలో ధ్వంసం అయ్యాయి. వివిధ గ్రామాల్లో నీ ఇళ్ళల్లో సామాగ్రి పూర్తి స్థాయిలో పనికి రాకుండా పోవడం బాధితులను ఆందోళన కు గురిచేస్తుంది. ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తామని చెప్తున్నప్పటికి పూర్తి గా అందక పోవడం తో ముంపు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ముంపు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు..

## మేయర్‌ను అడ్డుకున్న గణేష్ ఉత్సవ సమితి సభ్యులు

**హైదరాబాద్** ఉప్పల్ నల్లచెరువు పరిశీలించడానికి వచ్చిన జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి చేదు అనుభవంఎదురయింది. ఉప్పల్లో ఏం పనులు జరగట్లేదని భాగ్య నగర ఉత్సవ సమితి సభ్యులు ప్రశ్నించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. తమపై దాడి చేశారని ఆరోపిస్తూ భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఉప్పల్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకుదిగారు. దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేసారు.

## దాతల సహకారంతో కళాశాలను రాష్ట్రంలోనే అత్యాధునికంగా నిర్మిస్తాం... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్** తాను చదివిన జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకున్నది చూసిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ స్పందించి తన ఔదార్యాన్ని చూపారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అనంతరం షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ఇప్పటి సమాజంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం చాలా ఉందన్నారు. తాను చదివిన జూనియర్ కళాశాలను పలువురు పారిశ్రామికవేత్తల, పూర్వ విద్యార్థుల, పట్టణంలోని పలువురు నాయకుల సహకారంతో ఎన్ని కోట్ల వ్యయం అయినా సరే రాష్టంలోనే అత్యాధునిక స్థాయిలో నిర్మించి, మౌలిక వసతులు కల్పించి ఆదర్శ కళాశాలగా తీర్చి దిద్దుతామన్నారు. కళాశాల అభివృద్ధి కోసం సాయశక్తులా కృషి చేస్తానన్నారు. కళాశాల నిర్మాణానికి పలువురు దాతలు వారి వారి విరాళాలు ప్రకటించారు. విరాళాలు ఇచ్చిన దాతలకు ఎమ్మెల్యే, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పొన్నూరులో బంగారం షాపులో భారీ చోరీ

**గుంటూరు** గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం తోటమ్మ తల్లి గుడి దగ్గర బంగారం దుకాణంలో బుధవారం అర్ధరాత్రి నలుగురు దొంగలు చొరబడి దుకాణంలో ఉన్న సుమారు రూ. 35 లక్షల విలువ చేసి వెండి, బంగారం వస్తువులను అపహరించారు. షాపు షట్టర్ తీసి దర్జాగా నగదు చోరీ చేయటం సీసీ కెమెరాలో రికార్డు అయింది. షాపు యజమాని ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు విచారిస్తున్నారు. రాజస్థాన్ ముఠాకు చెందిన వారుగా పోలీసులు అనుమానిస్తున్నారు..

## పెన్షనర్ల,సీనియర్ సిటిజెన్ల ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**జగిత్యాల** తెలంగాణ పెన్షనర్స్ ,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఉపాధ్యాయు దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటో కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం జిల్లాలోని 36 మంది ప్రభుత్వ,ప్రైవేటు ఉపాధ్యాయులను,రిటైర్డ్ ఉపాధ్యాయులను హరి ఆశోక్ కుమార్,రిటైర్డు జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి ,పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావ్,ఎం.డి.యాకూబ్,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కార్యదర్శి పి.నర్సింగరావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల్ అధ్యక్షుడు యాకూబ్,వివిధ మండలాల పెన్షనర్లు,సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించండి

**- బతికేపల్లిలో మట్టి గణపతుల పంపిణీ**

**- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి**

**జగిత్యాల** పర్యావరణానికి పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించాలని మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి సూచించారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లిలో గురువారం మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి -కరుణాకర్ రెడ్డిల కూతురుడాక్టర్. చేతన -విజయానంద రెడ్డిల సహకారంతో మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను శోభారాణి ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రకరకాల రసాయనాలతో తయారు చేసే విగ్రహాలు నీటిలో కరగడానికి చాలా సంవత్సరాలు పడుతుందని దాంతో పాటు నీరు కలుషితం అవుతుందన్నారు. కలుషితమైన నీరు తాగిన పశువులకు వివిధ రకాల వ్యాధులు సోకే అవకాశం ఉంటుందనీ తెలిపారు.చెరువు మట్టితో తయారు చేసే విగ్రహాలు నీటిలో తొందరగా కరగడంతో పాటు రైతులకు మేలు చేకూరి పర్యావరణానికి నష్టం జరగదని శోభారాణి పేర్కొన్నారు. వినాయక మండపాల్లో, ఇళ్లల్లో భక్తులు మట్టి విగ్రహాలను నెలకొల్పుకుని భక్తి శ్రద్ధలతో పూజించి స్వామి కృపకు పాత్రులు కాగలరని శోభారాణి కోరారు. రాష్ట్ర, జిల్లా ప్రజలకు శోభారాణి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజి ఎంపిటిసి ఎలగొండ కృష్ణహరి తదితరులు. పాల్గొన్నారు.

## పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు : మంత్రి కొల్లు

**గన్నవరం :** వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పులివెందుల ఎమ్మెల్యే జగనరెడ్డి ప్రజలకు సాయం చేయకపోగా సిగ్గులేకుండా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర జగన్ తీరు పై మండిపడ్డారు. గన్నవరం నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలయిన జక్కుల నెక్కలం , ముస్తాబాద, సావారిగూడెం తదితర ప్రాంతాల్లో మంత్రి కొల్లు రవీంద్ర గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తొ కలిసి విస్తృతంగా పర్యటించారు. పడవల పైనా, ట్రాక్టర్ లలో ప్రతి గడపకు వెళ్లి ఆహారం , త్రాగునీరు పంపిణీ పై బాధితుల్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరలోనే వరద ప్రభావిత ప్రాంతాలు సాధారణ స్థితికి వస్తాయని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత ఐదు రోజులుగా వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద వచ్చిన నాటి నుండి విజయవాడలో బస్సులో వుంటూ సహాయక చర్యలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. బుడమేరు కు పడిన గండ్ల ను పూడ్చే బాధ్యత లో మంత్రులు లోకేష్ , నిమ్మల ఉన్నారన్నారు . బుడమేరు కు సంబంధించి పలు చోట్ల గండ్లు పడ్డాయని రేపటి కి ఈ గండ్లు పుడ్చే పనులు పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. వరద భాదితులు ప్రతి ఒక్కరికీ ఆహారం, మంచినీరు, మెడిసిన్స్ అందచేస్తున్నామని వెల్లడించారు. గత 40 ఏళ్లలో ఎప్పుడు చూడని విధంగా విపత్తు వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తో హెలికాప్టర్లు,ఎన్టీఆర్ఎఫ్ బృందాలు విజయవాడ కు వచ్చాయని తొందరలోనే సాధారణ స్థితికి వస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులను, వరద బాధితులను కూటమి ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు ఇంత సహాయం చేస్తుంటే పులివెందుల ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నాడని మానవత్వం లేకుండా విమర్శలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి చెత్త రాజకీయాలు చేస్తున్నాడని లండన్ కి వెళ్తూ విజయవాడ వచ్చి రాజకీయాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆయనను చిత్కరించుకుంటున్నారని అయినా సిగ్గు లేకుండా గేట్లు ఎత్తేశారు అంటూ మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. మీరు గానీ మీ నాయకులు గాను వరద బాధితులకు ఒక్క ముద్ద భోజనం పెట్టరా అని నిలదీశారు.

# బుడమేరు పాపం ఎవరిది

**విజయవాడ :** విజయవాడ నగరాన్ని నాలుగు రోజులుగా వరద ముంపుకు గురి చేసిన బుడమేరు వ్యవహారంలో తప్పు ఎవరిదనే చర్చ విస్తృతంగా జరుగుతోంది. 2005 ఆగస్ట్-సెప్టెంబర్ నెలల్లో చివరి సారి బుడమేరు వరదలు నగరాన్ని ముంచెత్తాయి. వెలగలేరు వద్ద ఉన్న బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యం సరిపోక పోవడంతో విజయవాడను వరద ముంచెత్తింది.వెలగలేరు దిగువున కొండపల్లి, కవులూరు, శాంతి నగర్, రాయనపాడు, గొల్లపూడి, షాబాద్, జక్కంపూడి మీదుగా విజయవాడ మీదకు బుడమేరు వరద ప్రవాహం ముంచెత్తింది. 2005లో ఐదారు రోజుల పాటు వరద నీటిలోనే సింగ్ నగర్ ప్రాంతం ఉండిపోయింది. విజయవాడ నగరంలోని పాతబస్తీ ప్రాంతంలో ఉన్న మురుగు నీటి డ్రైన్లను బుడమేరులోనే కలిపారు. ఈ నీరు దిగువకు కొల్లేరు వరకు ప్రవహించాల్సి ఉంటుంది.బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యం 11,500క్యూసెక్కులు మాత్రమే కావడంతో ఎగువన ఖమ్మం జిల్లాలో వర్షాలు కురిస్తే ఆ ప్రవాహాన్ని తట్టుకునే సామర్థ్యం 60ఏళ్ల క్రితం నిర్మించిన డైవర్షన్ ఛానల్‌కు లేదు. కృష్ణా నదిలో వరద ప్రవాహం ఉంటే బుడమేరు ప్రవాహాన్ని అందులోకి మళ్లించే అవకాశం ఉండదు. దిగువన విజయవాడలోకి వరద నీటిని వదలాల్సి ఉంటుంది.కృష్ణా నది వరద ప్రవాహంతో సంబంధం లేకుండా గరిష్టంగా 37,500 క్యూసెక్కుల నీటిని కృష్ణా నదిలో కలిపేలా విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ నుంచి వెళ్లే పోలవరం కుడి కాల్వను వెడల్పు చేయాలనే ప్రతిపాదన 20ఏళ్లుగా పూర్తి కాలేదు. విటిపిఎస్‌లో ఉన్న సాంకేతిక అవరోధాలతో పాటు కృష్ణా నదిలోకి వరద ప్రవాహం వెళ్లాలంటే తక్కువ లోతు ఉండే వెడల్పాటి కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉందని 2005లోనే జలవనరుల శాఖ అధ్యయనం చేసింది.2005లో వచ్చిన బుడమేరు వరద ముంపుతో విజయవాడకు జరిగిన నష్టంతో సీపీఐ అనుబంధ అఖిల భారత కిసాన్ సంఘం ఉపాధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు పెద్ద ఎత్తున ఉద్యమించారు. దీంతో బుడమేరు ఆధునీకరణకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చర్యలు చేపట్టారు. బుడమేరు ప్రవాహాన్ని పోలవరం కుడికాల్వలోకి మళ్లించడం ద్వారా ఈ సమస్యకు తాత్కలికంగా తెరపడింది.బుడమేరు ఆధునీకీకరణ ప్రారంభమైన తర్వాత విజయవాడలో ఉన్న ఆక్రమణలు తొలగించాలని నీటి పారుదల శాఖ ప్రయత్నించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న యూ టర్నింగ్‌లను తొలగించి బుడమేరకు ఆ శాశ్వత రూపం ఇవ్వాలని ఇరిగేషన్ శాఖ భావించింది. విజయవాడ నగరంతో పాటు ఎనికేపాడు, నిడమానూరు ప్రాంతాల్లో ఉన్న మలుపుల్ని సవరించి బుడమేరును తిన్నగా వెళ్లేలా చేయాలని భావించారు. దీంతో పాటు బుడమేరు కట్టలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి కాలువను వెడల్పు చేయాలని ఇరిగేషన్ శాఖ భావించింది.బుడమేరు ఆధునీకీకరణకు 2004లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికైన కంకిపాడు ఎమ్మెల్యే దేవినేని నెహ్రూ సహకరించలేనదనే విమర్శలు ఉన్నాయి. పోలవరం కుడి కాల్వ నిర్మాణం కొలిక్కి వచ్చిన తర్వాత విజయవాడ వైపు బుడమేరు ఆధునీకీకరణ పూర్తిగా అటకెక్కించారు. బుడమేరు ఆధునీకీకరణలో జరుగుతున్న జాప్యాన్ని 2006లో దేవినేని రాజశేఖర్ తేలిగ్గా కొట్టిపారేశారు. నిధుల కొరత అంశాన్ని అప్పట్లో ప్రాజెక్టులంటే ఇన్‌స్టెంట్ కాఫీ కాదని నెహ్రూ కొట్టి పారేశారు.2009లో అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజనకు ముందు బుడమేరు ప్రవాహం అప్పటి కంకిపాడు నియోజక వర్గంలో ఉండేది. కంకిపాడు అసెంబ్లీలోనే విజయవాడ రూరల్ నియోజక వర్గంలో కొన్ని ప్రాంతాలు ఉండేవి. గుణదల ప్రాంతంలో బుడమేరు కాల్వ గట్లపై ఉన్న ఆక్రమణలు తొలగించడం, ఎనికేపాడు, నిడమానూరుప ప్రాంతాల్లో ఉన్న యూటీలను తొలగించి బుడమేరు స్వరూపాన్ని వరద ముంపు లేకుండా చేయాలంటే భూ సేకరణ చేయాల్సి వస్తుందనే కారణంతో ఆ పనులు అర్థాంతరంగా ఆపేశారు. అప్పట్లో ఈ పనుల కోసం దాదాపు రూ.8.5కోట్ల రుపాయల నిధుల్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినా యూటీలను సరిచేయలేకపోయారు.2009లో వైఎస్సార్ మరణం తర్వాత బుడమేరు అంశం పూర్తిగా తెరమరుగైపోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రులు ఈ అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. 2014-19 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో జలవనరుల శాఖకు మైలవరం శాసనసభ్యుడు దేవినేని ఉమా నేతృత్వం వహించారు.ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లాలో మైలవరం నియోజక వర్గంలోనే బుడమేరు ప్రవాహం మొదలవుతుంది.

2004-09 మధ్యలో పోలవరం కుడి కాల్వ నిర్మాణం చాలా భాగం పూర్తైంది.రాష్ట్ర విభజన తర్వాత భూసేకరణ పూర్తి చేసి మిగిలిన కాలువ నిర్మాణాన్ని పూర్తి చేశారు. గోదావరి నుంచి పట్టిసీమ ద్వారా నీటిని కృష్ణాకు తరలించారు. అదే సమయంలో బుడమేరు ఆధునీకీకరణను మాత్రం విస్మరించారు. కుడి కాల్వ సామర్థ్యాన్ని 37,500 క్యూసెక్కుల డిశ్చార్జిగా అనుగుణంగా తీర్చిదిద్దలేకపోయారు. 2019-24 మధ్య బుడమేరు అంశాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. 2010 నుంచి సింగ్ నగర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున బుడమేరు పరివాహక ప్రాంతంలో ఆక్రమణలు వెలియడంతో విజయవాడ నగరంలో మరో కొత్త ప్రాంతం విస్తరించింది. వేల సంఖ్యలో అపార్ట్‌మెంట్లు వెలిశాయి. 20ఏళ్ల తర్వాత దాని ఫలితాన్ని విజయవాడ ప్రజలు అనుభవిస్తున్నారు.

## గజగజలాడిస్తున్న గోదావరి

**రాజమండ్రి :** కృష్ణానది, బుడమేరు వాగు ఉగ్రరూపంతో విజయవాడ మహానగరం గజగజ వణికింది. మునుపెన్నడూ లేనంత వరద ఉగ్రరూపం దాల్చి బెజవాడ నగరాన్ని ముంచెత్తింది. ఎక్కడ చూసినా వరదనీరు పోటెత్తి జనజీవన స్రవంతి అడుగు బయటపెట్టలేని దీనస్థితిలోకి నెట్టింది. 20 మంది ప్రాణాలు బలిగొన్న ఈ వరద బీభత్సం ఇప్పుడిప్పుడే శాంతిస్తోంది. అయితే ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు ఓ పక్క ఎగువ నుంచి వెల్లువలా వస్తోన్న వదర ఉద్ధృతి మరోపక్క భారీ స్థాయిలో వరద నీరు గోదావరికి చేరుతోంది. దీంతో గోదావరిలో భారీ స్థాయిలో వరద ఉద్ధృతి పెరుగుతోండగా భద్రాచలం వద్ద బుధవారం రాత్రి నాటికి 41 అడుగుల స్థాయికి నీటిమట్టం చేరింది. ఇది ఆందోళన కలిగించే అంశం కాగా రాగాల 24 గంటల్లో ఈ వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో అటు తెలంగాణాలోని భద్రాచలం, ఇటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికే భద్రాచలం వద్ద వరద ఉద్ధృతి పెరుగుతుండగా ప్రస్తుతం 41 అడుగుల స్థాయికి వరద ప్రవాహం పెరిగి నిలకడగా ఉంది. ఇది పెరిగే అవకాశం ఉండగా ఈ వరద ప్రవాహం అఖండ గోదావరికి చేరుతోంది. ఈ క్రమంలోనే ధవళేశ్వరం వద్ద వరద ఒరవడి పెరుగుతోంది. ఇదిలా ఉంటే ఏజెన్సీ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగుతున్నాయి. ప్రస్తుతం రాకపోకలకు ఇబ్బంది లేకపోయినా రాబోయే మూడు రోజుల్లో మొన్నటి తరహా భారీ వర్షాలు కురిస్తే మళ్లీ వాగులు పొంగి గోదావరికి వరదలు పోటెత్తే అవకాశాలున్నాయి.బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడు రోజులపాటు ఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు కురిశాయి. మంగళవారం నుంచి కాస్త తెరుపు ఇచ్చింది వాతావరణం. అయితే కురిసిన భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురైన పరిస్థితి తలెత్తింది. మొన్నటి వరకు వదర ముంపుకు గురై ఇబ్బందులు పడ్డ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని లంక గ్రామాలులో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వర్షంనీరుతో ముంపుకు గురై ఇబ్బందులు తప్పలేదు.. ఇక తూర్పుగోదావరి జిల్లా పరిధిలో రాజమహేంద్రవరంలో భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి.. కాకినాడ జిల్లాలోనూ కూడా భారీ వర్షాలకు చాలా కాలనీలు జలమయమయ్యాయి.. గోదావరికి క్రమక్రమంగా వరద ఉద్ధృతి పెరుగుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది.. ఉభయగోదావరి జిల్లాల్లోని జిల్లా కలెక్టర్లు, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్లు అధికారులను అప్రమత్తం చేస్తూ అత్యవసర సమావేశాలు నిర్వహించారు. భారీ వర్షాలతోపాటు ఎగువ ప్రాంతాల నుంచి గనుక గోదావరికి వరద పోటెత్తితే ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. గతేడాది గోదావరికి మూడు సార్లు వరదలు పోటెత్తగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి ఈ ఏడాది కూడా వరదలు ఎక్కువసార్లు వచ్చే అవకాశాలు లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు.

## మనుషుల్లో మానవత్వాన్ని మేల్కొల్పిన విశ్వమాత మధర్ థెరిస్సా

**-డాక్టర్ దాసి నాగరాజు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) మనుషుల్లో మానవత్వాన్ని మేల్కొల్పి పరోపకారానికి పరాకాష్టగా మారి విశ్వమాతగా గొప్ప పేరు గడించిన మహనీయురాలు మధర్ థెరిస్సా అని కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. గురువారం మధర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిజాంపేట్‌లోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో థెరిస్సా చిత్రపటం వద్ద నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి భారతదేశంలోని కలకత్తా మహానగరంలో మురికివాడల్లో పేద ప్రజలకు సేవ చేస్తూ ఆహార, విద్య, వైద్య రంగాలలో వారికి విశేషమైన సేవలు అందించి మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ ద్వారా అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి, భారతరత్న, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత సెయింట్ మధర్ థెరిస్సా అని కొనియాడారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ నిరుపేదల పట్ల సేవాగుణం అలవర్చుకోవాలని, మనకు తోచిన విధంగా సాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం. జోసఫ్,సెక్రటరీ కొంకి రాము, ఎగ్జిక్యూటివ్ నెంబర్ కోణాల కిరణ్, అంజని తదితరులు పాల్గొన్నారు.

## బోరుమంటున్న బెజవాడ

**విజయవాడ :**అవును విజయవాడకు వచ్చిన కష?టం మామూలుది కాదు. వాణిజ్య రాజధానిగా ఉన్న విజయవాడ గత నాలుగు రోజుల నుంచి వ్యాపారాలన్నీ కోల్పోయాయి. ఒకటి కాదు రెండు కాదు.. వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. నష్టం అంచనా వేయడానికి కూడా కూడా అవకాశం లేకుండా పోయింది. నాలుగు రోజుల నుంచి పడిన భారీ వర్షాలు... ప్రకాశం బ్యారేజీ నుంచి పదకొండు లక్షల క్యూసెక్కుల నీరు ఒక్కసారిగా విడుదల కావడంతో విజయవాడ సగం మునిగిపోయింది. మునగడం అంటే మామూలుగా కాదు... నీళ్లలోకి నీరు చేరింది. మొదటి అంతస్తులోకి కూడా నీరు వచ్చిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో చెప్పకనే తెలుస్తుంది. విజయవాడ అంటేనే ముందుగానే గుర్తుకు వచ్చేది లారీలు. లారీలు, బస్సులు ఎక్కువగా తిరుగుతుంటాయి. ఈ బిజినెస్ పూర్తిగా పడిపోయింది. లారీలు సరుకులను తీసుకుని ఇతర రాష్ట్రాలకు వెళ్లి వస్తుంటాయి. కొన్ని వేల సంఖ్యలో లారీలు నాలుగు రోజులు స్టాండ్ లలోనే ఉన్నాయి. దీంతో తమకు తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లిందని లారీ యజమానుల సంఘం చెబుతుంది. ఒక్క లారీ కూడా కదలలేని పరిస్థితి. రహదారులన్నీ జలమయం కావడంతో పాటు జాతీయ రహదారులపైకి కూడా నీరు చేరడం, అనేక చోట్ల గండ్లు పడటంతో లారీలన్నీ నిలిచిపోయి తమకు లక్షల రూపాయల్లో నష్టం తెచ్చిపెట్టిందని, దీనిని పూడ్చేదెవరని వారు ప్రశ్నిస్తున్నారు. ఇక ప్రయివేటు బస్సులు కూడా అంతే. ప్రయివేటు బస్సు సంస్థలు విజయవాడ కేంద్రంగా ఎక్కువగా తిరుగుతున్నాయి. ట్రావెల్స్ సంస్థలు అన్నీ నాలుగు రోజులు మూతపడ్డాయి. ఇతర రాష్ట్రాలకు వెళ్లే బస్సులు పూర్తిగా నిలిచిపోవడంతో తమకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని చెబుతున్నారు. ఇక కాళేశ్వరరావు మార్కెట్ కోస్తాంధ్రలోనే అతి పెద్ద మార్కెట్. హోల్ సేల్ వ్యాపారాలున్నాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి చిరు వ్యాపారులు వచ్చి ఇక్కడ కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. కానీ ఆ మార్కెట్ పూర్తిగా నాలుగు రోజుల నుంచి మూతపడి పోయింది. వ్యాపార సంస్థలు గేట్లుకూడా తెరవడం లేదు. ఈ నష్టం కోట్లలో ఉంటుందని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. విజయవాడ ఫుడ్ బిజినెస్ కు ఫేమస్. పర్యాటకులతో పాటు ప్రతి రోజూ విజయవాడకు వచ్చే వారితో హోటళ్లన్నీ కళకళలాడుతుంటాయి. కానీ భారీ వర్షాలు, వరదలతో ఈ బిజినెస్ కూడా పూర్తిగా దెబ్బతినింది. దాదాపు ప్రతి హోటల్ లో ఇదే పరిస్థితి. కనీసం పట్టుమని పది మంది కూడా హోటల్ కు వచ్చి భోజనం చేయలేదని వారు చెబుతున్నారు. ఇక లాడ్జీలు మాత్రం కొంత నిండిపోయాయి. విల్లాల్లోకి, పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లలోకి వరద నీరు రావడం, విద్యుత్ సౌకర్యం లేకపోవడం, మంచి నీటి సౌకర్యం కూడా లేకపోవడంతో విజయవాడకు చెందిన సంపన్నులు మాత్రం లాడ్జిలకు వచ్చి తలదాచుకున్నారు. నేడు నీరు తగ్గడంతో వారి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. మొత్తం మీద బెజవాడలో వ్యాపారాలు దారుణంగా దెబ్బతిన్నాయి.

### నాలుగు రోజుల నరకం

ఎన్నడూ చూడని బాధలను గత నాలుగు రోజుల నుంచి విజయవాడ ప్రజలు చూశారు. ఒకరకంగా నరకాన్ని అనుభవించారు. తినడానికి తిండి లేదు. తాగడానికి నీరు లేదు. అంత వరదలోనూ వర్షం కురవాలని కోరుకున్నవారు అధికంగా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే వర్షపు నీటితోనైనా తమ గొంతులను తడుపుకుందామన్న భావన వారిలో కలిగింది. బాధితులు ఇప్పుడు బయటకు వచ్చి తాము పడ్డ బాధలు చెబుతుంటే కన్నీరు ఆగడం లేదు. అందుకే బెజవాడను వదలి వెళ్లిపోతున్నామని చెబుతున్నారు. మరోవైపు చిన్న పిల్లలు పాల కోసం ఏడుస్తున్నారు. వారిని ఓదార్చడం ఎవరి వల్ల కావడం లేదు.మానవ తప్పిదమే కాదు. ఎందుకంటే విజయవాడలో ఇంత స్థాయిలో ఎప్పుడూ భారీ వర్షాలు పడలేదు. అయితే ప్రభుత్వం కూడా సరైన సమయంలో ప్రజలను అప్రమత్తం చేయకపోవడం కూడా ఒక తప్పుగానే చూడాలి. మరో వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి కింది స్థాయి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకూ కష్టపడ్డారు. వారిని ఓదార్చేందుకు ప్రయత్నించారు. భరోసా కల్పించడంలో సక్సెస్ అయ్యారు. అయితే కొన్ని ప్రాంతాలకు ఆహార పదార్థాలను, మంచినీటిని, పాలను అందించలేకపోయారు. ఇందుకు అధికారుల తప్పిదమో, ప్రభుత్వ వైఫల్యమో అని చెప్పలేం.ఎందుకంటే అధికారంలో ఎవరున్నా ఇదే పరిస్థితి ఉంటుంది. అలాగే అధికారుల్లో కూడా అంతే. ప్రభుత్వాలతో పనిలేదు. వారి విధి నిర్వహణలో భాగంగా తమకు అప్పగించిన డ్యూటీని చేస్తారు. కానిస్టేబుల్ నుంచి రెవెన్యూ ఉద్యోగి వరకూ ఎవరైనా బాధితులకు సాయం చేయాలనే ఉంటుంది. కానీ సహకరించని పరిస్థితులు ఉంటాయి. బుడమేరు పొంగి కొన్ని ప్రాంతాలకు బోట్లు కూడా వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి.

దాదాపు ఎనిమిది అడుగుల నీరు రావడంతో శివారు ప్రాంతాలకు ఆహార పదార్థాలను చేరవేయలేకపోయారు. అందుకు కారణం మొదటి రోజు బోట్లు అందుబాటులో లేకపోవడం. రెండో రోజు మర బోట్లు వచ్చినా అవి అన్ని ప్రాంతాలకు చేరుకోలేకపోవడంతో ఫుడ్ మెటీరియల్ ను చేర్చలేకపోయామని చెబుతున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. బాధితుల సంఖ్య. ఇది మూడున్నర లక్షల మంది. మూడున్నర లక్షల మందికి ప్రతి రోజూ ఆహార పదార్థాలను, తాగేందుకు నీటిని అందించాలంటే మానవ సాధ్యం కాదు. అందరినీ ఒక చోట చేర్చగలిగితే వారికి భోజనం అందించవచ్చు. కానీ వారి ఇళ్లకు వెళ్లి అందించాలంటే అది ఎవరివల్లా కాదని ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి వ్యాఖ్యానించడం పరిస్థితికి అద్దం పడుతుంది. ఇప్పుడు బెజవాడ తేరుకుంటుంది. మరోసారి భారీవర్షాలు పడతాయని హెచ్చరించడంతో ఇళ్లను వదిలేసి గుంటూరు పరిసర గ్రామాలకు వెళ్లి తలదాచుకుందామని లక్షల మంది బెజవాడను ఖాళీ చేసి వెళుతున్న దృశ్యాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. భారీ వరదలు కన్నీటిని కుటుంబాలకు మిగిల్చింది. నష్టం ఎంత జరిగిందన్నది మాత్రం అంచనాకు కూడా అందడం లేదు.

## వైకాపా మాజీ ఎంపి నందిగం సురేష్ అరెస్టు

**హైదరాబాద్** బాపట్ల మాజీ ఎంపీ వైఎస్సార్ సీపీ నేత నందిగం సురేష్ అరెస్టు అయినట్లు సమాచారం. పోలీసులు అయనను గురువార తెల్లవారుజామున హైదరాబాద్ లో అరెస్టు చేసి విజయవాడ తరలించారు. తెలుగుదేశం కార్యాలయం పై దాడి చేసిన కేసులో నందిగామ సురేష్ నిందితుడుగా వున్నారు.

# కమర్షియల్ కాలంలో .. సాగతీత లెక్కలు !



## అలా వచ్చిందే ..35 చిన్న కథ కాదు




?

నివేథా థామస్ కథల ఎంపికలో పట్టున్న కథానాయిక. ఆమె ఓ సినిమా అంగీకరించిందీ అంటే.. ఆ సినిమాలో ఏదో విషయం ఉంటుందనే ప్రేక్షకుల నమ్మకం. అలా వచ్చిందే 35 చిన్న కథ కాదు...సరస్వతి (నివేతా థామస్) ప్రసాద్ (విశ్వదేవ్ రాచకొండ) తిరుపతిలో సాధారణ జీవితం సాగించే భార్యభర్తలు. ప్రసాద్ బస్సు కండెక్టర్. సరస్వతి టెన్త్ ఫెయిల్ అయిన గృహిణి. వీరికి ఇద్దరు పిల్లలు. పెద్దోడు అరుణ్ (అరుణ్ దేవ్), చిన్నోడు వరుణ్ (అభయ్ శంకర్). చిన్నోడు చదువులో పర్వాలేదు కానీ పెద్దోడు లెక్కల్లో వీక్. అందుకే లెక్కల మాస్టారు చాణక్య వర్మ( ప్రియదర్శి) అరుణ్‌ని 'జీరో' అని పిలుస్తాడు. అయితే లెక్కలకు సంబంధించి అరుణ్ ఎప్పుడూ లాజిక్కులు అడుగుతుంటాడు. ఆ లాజిక్కులకు మాస్టార్ల దగ్గర సమాధానం ఉండదు. లెక్కల్లో వరుసగా జీరోలు తెచ్చుకోవడం వల్ల ఒక సంవత్సరం డిమోట్ అయ్యి తమ్ముడు చదువుతున్న క్లాసులో కూర్చోవాల్సి వస్తుంది. స్నేహితులకు దూరమై, చదువు భారంగా మారిన అరుణ్ స్కూల్లో కొనసాగాలంటే లెక్కల్లో కనీసం '35' మార్కులు తెచ్చుకోవాల్సిందే. అప్పుడు అరుణ్ ఏం చేశాడు? స్నేహితులకు దగ్గర కావడానికి, ఏం చేశాడు. లెక్కలంటే భయపడుతున్న కొడుకుకి పదో తరగతి ఫెయిల్ అయిన తల్లి పాఠాలు ఎలా చెప్పింది. చివరికి అరుణ్ లెక్కల్లో పాస్ అయ్యాడా లేదా అన్నది మిగిలిన కథ. తిరుపతిలో నివశించే చిన్న కుటుంబం, ఇద్దరు పిల్లలు వారి భవిష్యత్తు కోసం తపన పడే తల్లిదండ్రులు చుట్టూ తిరిగే కథ ఇది. ప్రథమార్ధం సరస్వతి కుటుంబం, పిల్లలు, స్కూలు, లెక్కల్లో జీరో అయిన అరుణ్ గురించి చూపించారు. బ్రాహ్మణ కుటుంబం, ఇంట్లో వారి పద్ధతులు, మాట తీరూ అన్ని కూడా సన్నివేశాల రూపంలో చూపించారు దర్శకుడు. ఆ తర్వాత స్కూల్, అక్కడి పిల్లల యాంగిల్‌లోకి కథ ట్రాన్స్‌ఫర్ అవుతుంది. మ్యాథ్‌మేటిక్స్ సబ్జెక్ట్ అనేది ఎప్పటికీ అంతు చిక్కని కథే. లాజిక్ తెలిసి, దాన్ని ఎలా సాల్వ్ చేయాలో తెలిస్తే ఆ సబ్జె క్ట్ అంతా ఈజీ, స్కోరింగ్ మరొకటి ఉండదు. ఈ చిత్రంలో చాణక్య (ప్రియదర్శి) పాత్రను అదే కోణంలో డిజైన్ చేశారు. 'నేను పిల్లలతో బాగుండకపోయినా ఫర్వాలేదు. పిల్లలు, వారి భవిష్యతుల్ల బాగుండాలనే తీరు ఆ పాత్రది. కాపీ కొట్టి అయినా 35 మార్కులు తెచ్చుకోవచ్చు అని అరుణ్‌ని పుష్ చేస్తారు. అతను మాత్రం నిజాయతీగా తనని తాను నిరూపించుకోవాలనుకుంటాడు. అక్కడే కథ టర్న్ అయింది. అప్పటి దాకా పిల్లలు, స్కూల్ నేపథ్యంలో సాగిన కథ.. తల్లి కథగా మారింది. సరస్వతి పాత్రని మరింత స్ట్రాంగ్ చేయడం కోసం పదో తరగతి ఫెయిల్ అయిన ఆమె చేత మళ్లీ పుస్తకాలు పట్టించాడు దర్శకుడు. తన బిడ్డను లెక్కల్లో రాణించేలా తీర్చిదిద్దడానికి తను కష్టపడి పిల్లాడికి మంచి బాట వేసే ప్రయత్నం చేసింది. 'సున్నా'కి విలువ ఎందుకు లేదు? అనే క్వశ్చన్‌తో మొదలైంది కథ. లెక్కల్లో ప్లస్, మైనస్‌లు ఉన్నట్లు ఈ చిత్రంలో కూడా ప్లస్, మైనస్‌లు ఉన్నాయి.

కథ ప్రారంభం నుంచి నెమ్మదిగా నడవడం, అసలు దర్శకుడు ఏం చెప్పాలను కున్నాడో రివీల్ కావడానికి 45 నిమిషాల వ్యవధి తీసుకోవడం సినిమాకు మైనస్‌గా అనిపిస్తుంది. 35 మార్కుల కోసం ఇదంతా అని ఊహకు అందినప్పటికీ తెరపై అది రివీల్ కావడం బాగా సమయం తీసుకోవడం కాస్త సాగదీతలా అనిపించింది. కమర్షియల్ సినిమాలకు అలవాటు పడిన ప్రేక్షుకలు ఈ తరహా కథను అంత తొందరగా యాక్సెప్ట్ చేయలేరు. కమర్షియల్ హంగులు లేకపోవడం ఈ సినిమాకు ఓ మైనస్ అనుకోవచ్చు.

## టాలెంట్ రుజువు చేసేకున్న మీనాక్షి



కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ కాంపౌండ్ నుంచి వస్తున్న ది గోట్ వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో తమిళం, తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల అయ్యింది. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సినిమా విడుదల సందర్భంగా మీడియాతో సినిమా విశేషాలు షేర్ చేసుకుంది. ఈ చిత్రంలో నేను మోడ్రన్ యువతి పాత్రలో కనిపిస్తాను. నేను నిజ జీవితంలో ఎలా ఉంటానో.. అంతే సారుప్యంగా, ఫన్నీగా నా క్యారెక్టర్ ఉంటుంది. సినిమాలో ప్రతీ పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుంది. సినిమా కథకు నా పాత్ర చాలా ముఖ్యమైందంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో పోషిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది.

ఈ మూవీలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, వీటీవీ గణెళిశ్, అజ్మల్ అమీర్, మనోబాల ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తుండగా.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

## రెండో బిడ్డకు జన్మనిచ్చిన నటి ప్రణీత



తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని నటి ప్రణీత సుభాష్. ఇప్పటికే ఓ పాపకు జన్మనిచ్చిన ఈ నటి తాజాగా మరోమారు పండంటి బాబుకు జన్మనిచ్చింది. గురువారం ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. దీంతో తెలుగు, కన్నడ సినీ ప్రముఖులు, అభిమానుల నుండి సోషల్‌మీడియా వేదికగా ఆమెకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తనీష్ హీరోగా వచ్చిన 'ఏం పిల్లో.. ఏం పిల్లడో'తో 2010 తెలుగులోకి అరంగేట్రం చేసింది. పేరుకు కన్నడ నటి అయినా తెలుగు చిత్రాలతోనే మంచి గుర్తింపు లభించింది. సిద్దార్థ్‌తో చేసిన బావ, పవన్ కల్యాణ్‌తో అత్తారింటికి దారేది, ఎన్టీఆర్‌తో రభస, మహేశ్ బాబుతో బ్రహ్మోత్సవం, మంచు మనోజ్ 'పాండవులు పాండవులు తుమ్మెద' వంటి సినిమాలలో నటించి ఇక్కడ యూత్‌లో అభిమానులను బాగానే సంపాదించింది. 2019 కరోనా అనంతరం సినిమా ఛాన్సులు తగ్గడంతో అడపాదడపా మాత్రమే చిత్రాల్లో కనిపిస్తూ వస్తుంది. 2021లో నితిన్ రాజు అనే ఓ బిజినెస్‌మెన్‌ను పెళ్లి చేసుకున్న ప్రణీత 2022లో ఓ పాప కూడా జన్మనిచ్చింది. తెలుగులో చివరగా బాలకృష్ణ ప్రధాన పాత్రలో వచ్చిన ఎన్టీఆర్: కథానాయకుడు చిత్రం తర్వాత ఆమె మళ్లీ తెలుగులో సినిమా చేయలేదు. ఇదిలా ఉండగా తన డెలివరీ అయ్యాక ప్రణీత తన సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకుంటూ ఓ పోస్టు పెట్టింది. ప్రస్తుతం 'మా కుటుంబమంతా ఎంతో ఆనందంగా ఉంది. ప్రత్యేకించి మా కుమార్తె అర్నా తన తమ్ముడిని 'బేబీ' అంటూ మురిసిపోతోంది. బాబు కాస్త పెద్దయ్యేవరకు నేను జాగ్రత్తగా చూసుకోవాలి గడపాలి. మొదటిసారి ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు అందరి సలహాలు వింటూ వారు చెప్పిన విధంగా నడుచుకున్నా. ఇప్పుడు రెండోసారికి ఆల్రెడీ కొన్ని విషయాలు తెలియడంతో చాలా ప్రశాంతంగా ఉన్నా.. ఎలాంటి ఒత్తిడి లేదని ప్రతీ నిమిషాన్ని ఆస్వాదించానని.. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నానని తెలిపింది.


## నాగచైతన్య పదిహేనేళ్ల ప్రయాణం

సినీ పరిశ్రమలో వారసుల రాక కొత్తేమీ కాదు. విజయం సాధించి, నిలిచిన వారు కొందరైతే.. సక్సెస్ అందుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు మరికొందరు. ఈ క్రమంలో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని కొనసాగిస్తున్న స్టార్ కిడ్స్‌లో ఒకడు నాగచైతన్య. అక్కినేని నాగేశ్వర్ రావు ఫ్యామిలీ నుండి నాగార్జున కొడుకుగా.. ఏఎన్ఆర్ మనవడిగా జోష్ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యాడు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న చైతూ విజయవంతంగా పదిహేనేండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నాడు. వాసు వర్మ డైరెక్షన్‌లో చైతూ నటించిన జోష్ 2009 సెప్టెంబర్ 5 వచ్చి, నేటితో 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. కథ, దర్శకులపై నమ్మకముంచి.. సినిమా సినిమాకు నటుడిగా తనను తాను నిరూపించుకున్న చైతూకు తండేల్ మేకర్స్, ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, కోస్టార్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. నాగచైతన్య ప్రస్తుతం చందూమొండేటి డైరెక్ట్ చేస్తున్న తండేల్‌లో నటిస్తున్నాడు. సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు తెరకెక్కిస్తున్నారు. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే మేకర్స్ తండేల్ నుంచి షేర్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా



ఊర మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.

## సాదాసీదా కథతో ముగించిన ..ది గోట్ !




ద

ఈ మధ్య సినిమాల్లో కథలకు ప్రాధాన్యం లేకుండా పోతోంది. ఎటునుంచి ఎటు వెళతాయో చెప్పలేక పోతున్నారు. అలాంటి కోవలోనే గోట్ చేరింది. రాజకీయ ప్రవేశానికి ముందు తమిళ అగ్ర కథానాయకుడు విజయ్ నుంచి వస్తున్న చిత్రం ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ వెంకట్ ప్రభు దర్శకత్వం వహించారు. స్పెషల్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ బృందంలో ఏజెంట్‌గా పని చేస్తుంటాడు గాంధీ (విజయ్). కానీ, తన ఉద్యోగం గురించి భార్య అను (స్నేహ)కు అసలు చెప్పడు. తనొకసారి ఓ మిషన్ కోసం థాయ్ ల్యాండ్ వెళ్లాల్సి వస్తుంది. అక్కడికి వెళ్లాక మిషన్ వల్ల గాంధీ కుటుంబానికి ఓ ముప్పు ఎదురవుతుంది. ఈ క్రమంలోనే తన ఐదేళ్ల కొడుకు జీవన్‌ను కోల్పోతాడు. ఆ ఘటనతో గాంధీ తీవ్రంగా కుంగిపోతాడు. తన వల్లే కొడుకును కోల్పోవాల్సి వచ్చిందన్న బాధతో ఉద్యోగం వదిలేస్తాడు. భార్య కూడా అతన్ని దూరం పెడుతుంది. అలా 15ఏళ్లు గడిచిపోతాయి. ఓసారి ఓ పని విషయమై మాస్కోకి వెళ్లిన గాంధీకి అనూహ్యంగా తన కొడుకు జీవన్ (విజయ్) కనిపిస్తాడు. ఓ రౌడీ బృందం ఉచ్చులో చిక్కుకొని ఉన్న తన బిడ్డను కాపాడి భారత్‌కు తీసుకొస్తాడు. కొడుకు రాకతో గాంధీ కుటుంబం మళ్లీ కలుస్తుంది. ఇక అంతా బాగుందనుకున్న సమయంలో గాంధీ స్క్వాడ్ టీమ్ బాస్ నజీర్ (జయరాంను ఎవరో చంపేస్తారు. ఆ తర్వాత ఆ టీమ్;లోని ఒక్కొక్కరూ వరుసగా హత్యకు గురవుతుంటారు. మరి ఈ హత్యలకు కారణమెవరు? జీవన్‌కు ఈ హత్యలకూ ఉన్న లింకేంటి? తను తండ్రిని చంపాలని ఎందుకు పగబడతాడు? జీవన్‌ను పెంచి పెద్ద చేసిన మేనన్ (మోహన్)కు.. గాంధీకీ ఉన్న విరోధం ఏంటి? అన్నది మిగతా కథ. దేశ రక్షణ కోసం ఎంతకైనా తెగించే ఓ ఏజెంట్ కథ ఇది. అనుకోని పరిస్థితుల్లో అతను ఓ మిషన్‌లో తన కొడుకును కోల్పోవలసి రావడం.. కట్ చేస్తే ఆ కొడుకే 15ఏళ్ల తర్వాత తన పాలిట యముడిలా మారి దేశానికి పెను సమస్యలా మారడం.. ఈ క్రమంలో అతని ఆట కట్టించేందుకు ఆ తండ్రి ఏం చేశాడన్నది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. నిజానికి ఈ కథలో పెద్దగా కొత్తదనమేమీ లేకున్నా.. స్క్రీన్‌ప్లే స్పెషలిస్ట్ వెంకట్ ప్రభు తెరకెక్కించిన సినిమా కావడంతో దీంట్లో తప్పకుండా ఓ మ్యాజిక్ కనిపిస్తుందన్న భరోసా ప్రేక్షకుల్లో కపిస్తుంది. కానీ, ఏజెంట్ సినిమాల్లో కనిపించే ట్విస్ట్‌లు, మలుపులు, మెరుపులు ఏ ఒక్కటీ కథనంలో కనిపించలేదు. కనీసం హీరో చేసే ఆపరేషన్స్‌లోనూ థ్రిల్ లేదు. పైగా విరామం వరకూ కథంతా సాగతీత వ్యవహారంమే. హీరోకి తన తనయుడు తారస పడతాడో.. అక్కడి నుంచే కథలో వేగం పుంజుకుంటుంది. ఈ క్రమంలో తనయుడిని కాపాడుకోవడం కోసం మాస్కోలోని విలన్ గ్యాంగ్‌తో గాంధీ చేసే ఛేజింగ్ యాక్షన్ సీక్వెన్స్ అలరిస్తుంది. విరామానికి ముందు జీవన్ పాత్రతో దర్శకుడు ఇచ్చిన ట్విస్ట్ ఆసక్తిరేకెత్తిస్తుంది. దానికి ముందు తండ్రీకొడుకులు మధ్య మెట్రోలో జరిగే యాక్షన్ సీక్వెన్స్ హైలైట్. విరామానికి ముందే జీవన్ విలన్ అని రివీలైపోవడంతో.. ద్వితీయార్ధంలో తండ్రీకొడుకుల మధ్య పోరు ఎలా ఉండనుందా? అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మొదలైపోతుంది. దానికి తగ్గట్లుగానే ద్వితీయార్ధం ఆరంభంలో గాంధీకి.. జీవన్‌కూ మధ్య నడిచే మైండ్ గేమ్ కాసేపు ఆసక్తిరేకెత్తిస్తుంది. అయితే, తండ్రిపై పగ పెంచుకోవడానికి జీవన్‌కు ఉన్న కారణాన్ని ప్రభావవంతంగా చూపించలేదు. ఇక మధ్యలో మీనాక్షితో తన లవ్ ట్రాక్.. అనవసరంగా వచ్చి పడిపోయే పాటలు.. యోగిబాబు కామెడీ ట్రాక్.. అన్నీ సహనానికి పరీక్ష. చివరిలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్.. దానితో ముడిపడి సాగే ఐపీఎల్ ట్రాక్ ప్రేక్షకుల్లో కాస్త ఉత్సాహాన్ని నింపుతాయి. తండ్రీకొడుకులుగా విజయ్ ద్విపాత్రాభినయం ఆకట్టుకుంటుంది. 'ది గోట్ మూవీ' దర్శకుడు వెంకట్ ప్రభు కథలో కొత్తదనం లేదు. ద్వితీయార్ధం బాగున్నా, ఓ బలమైన పాయింట్‌తో ముగించాల్సింది.

# తెలంగాణ బీజేపీ ఎందుకంత సైలెంట్.?

## వైఫల్యాన్ని కేంద్రం వైపు నెట్టేసిన కాంగ్రెస్

ఖమ్మంలో ఎలాగూ వైఫల్యం చోటు చేసుకుంది దాని కారణాన్ని కేంద్రంపై నెట్టేస్తే బెటరనుకుని ఆ పని ప్రారంభించారు. విపత్తు వచ్చినా కేంద్రం కనీసం హెలికాప్టర్ల పంపలేదని ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పంపలేదని ఆరోపణలు చేయడం ప్రారంభించారు. పక్కన ఉన్న రాష్ట్రానికి 120 పవర్ బోట్లు, హెలికాప్టర్లు, ఎయిర్ ఫోర్స్ కూడా సాయానికి వెళ్లిందని తెలంగాణకు ఒక్కరు కూడా రాలేదని అది కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమేనని బీఆర్ఎస్ విమర్శించింది. అయితే ఇది బీజేపీకి సూటిగా తగిలింది. బీజేపీని ఏమీ అనలేని నిస్సహాయత వల్ల కాంగ్రెస్ ను కేటీఆర్ విమర్శించి ఉండవచ్చు కానీ కేంద్రం ఏమీ చేయలేదంటే అది బీజేపీ మీదకే వెళ్తుంది.

## విమర్శలకు కౌంటర్ చేయలేకపోతున్న బీజేపీ

తమపై వస్తున్న విమర్శలకు బీజేపీ కౌంటర్ చేయలేకపోతోంది. దీనికి కారణం సమాధానం లేకపోవడం కాదు. నేతలు పెద్దగా పట్టించుకోకపోవడమే. తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఒక్క లీడర్ కూడా బాధ్యత తీసుకోవడం లేదు. ఫలితంగా బీజేపీపై వచ్చిన విమర్శలు మరకలుగానే పడిపోతున్నాయి. ఎవరికి వారు సొంత ఎజెండా ప్రకారం స్పందించాల్సి వచ్చినప్పుడు స్పందిస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్ర బీజేపీ కూడా ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ నేతల్ని అలా వదిలేశారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# కేజ్రీవాల్ బెయిల్‌పై సుప్రీంకోర్టులో వాదనలు పూర్తి

సత్యేందర్ జైన్, అమత్ అరోరా, వినోద్ చౌహాన్, ఆశిష్ మాథుర్, పి శరత్ రెడ్డి తదితరులను నిందితులుగా పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్ కూడా ఒక ప్రధాన కుట్రదారు అని సీబీఐ చార్జిషీటులో ఆరోపించింది. ఈయనకు దక్షిణాదికి చెందిన కల్వకుంట్ల కవిత, మాగుంట రాఘవ, అరుణ్ పిళ్లై, గోరంట్ల బుచ్చిబాబు, పి.శరత్ రెడ్డి, అభిషేర్ బోయినపల్లి, బెనోయ్ బాబుతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సీబీఐ ఆరోపించింది. కేజ్రీవాల్‌ను తొలిసారి సీబీఐ జూన్ 26న ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పటికే ఆయనపై ఇదే కేసులో ఈడీ నమోదు చేసిన మనీలాండరింగ్ ఆరోపణలపై జుడీషియల్ కస్టడీలో ఉన్నారు. కేజ్రీవాల్‌తో సహా పలువురు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎక్సైజ్ పాలసీలో ఉద్దేశపూర్వకంగా లొసుగులకు పాల్పడినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఇలా చేయడం ద్వారా పొందిన నిధులను గోవాలో ఆప్ ఎన్నికల ప్రచారానికి వినియోగించినట్లు దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి.

# తప్పిన పెను ప్రమాదం

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. విజయవాడ వరదల్ని పరిశీలించేందుకు చంద్రబాబు రైల్వే బ్రిడ్జిపైకి ఎక్కారు. అదే సమయంలో వేగంగా రైలు వచ్చేసింది. వెంటనే కార్యకర్తలు అప్రమత్తంగా వ్యయహరించడంతో చంద్రబాబు తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. దీంతో పార్టీ నేతలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. విజయవాడ వరద ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యల్ని పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు గత కొన్ని రోజులుగా వరుస పర్యటనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇవాళ బుడమేరు వాగు ప్రవాహం పరిస్థితి చూసేందుకు నగరంలోని మధురానగర్ కు వెళ్లారు. అక్కడే ఉన్న రైల్వే ట్రాక్ పైకి ఎక్కి బుడమేరు ప్రవాహాన్ని అధికారులతో కలిసి పరిశీలిస్తున్నారు. చంద్రబాబుతో పాటు ఆయన భద్రతా కూడా ఉన్నారు. అదే సమయంలో సడన్ గా ఓ రైలు ట్రాక్ పైకి దూసుకొచ్చింది. చంద్రబాబు రైల్వే ట్రాక్ పై ఉన్న సమయంలో ట్రైన్ రావడంతో వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది..ఆయన్ను అలర్ట్ చేశారు. వెంటనే స్పందించిన టీడీపీ కార్యకర్తలు లైన్‌మెన్‌ను తీసుకువచ్చారు. ఆయన ఎర్రజెండా ఊపడంతో ట్రైన్ అక్కడే నిలిచిపోయింది. చంద్రబాబుకు కేవలం 3 అడుగుల దూరంలో రైలు నిలిచిపోయింది. దీంతో అక్కడ ఏం జరుగుతుందో తెలియక కాసేపు గందరగోళం నెలకొంది. ఆ తర్వాత చంద్రబాబు సేఫ్ గా ఉన్నారని తెలిసి అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత మిగిలిన ప్రాంతాలను పరిశీలించేందుకు చంద్రబాబు బయలుదేరి వెళ్లిపోయారు.

# బుడమేరు ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఇతర ప్రాంతాల నుంచి పారిశుద్ధ్య కార్మికులు ఇక్కడ పని చేస్తున్నారు. దాదాపు 2 వేల మంది కార్మికులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.అటు, ఏలూరు జిల్లాలో కొల్లేరు సరస్సు ఉధ్ధృతంగా ప్రవహిస్తోంది. చిన్నఎడ్లగాడి, పెదఎడ్లగాడి పరిసర ప్రాంతాలతో పాటు ఏలూరు – కైకలూరు రహదారిపైకి వరద నీరు చేరింది. ఈ క్రమంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైవేపై మోకాలి లోతు నీరు చేరడంతో బస్సులు, ఇతర వాహనాలు ప్రమాదకరంగా ముందుకు సాగుతున్నాయి. వరద తీవ్రత దృష్ట్యా లంక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. పెనుమాక, ఇంగిలిపాక, నందిగామ లంక, కొవ్వాడలంక, నుచ్చుమిల్లి గ్రామాలకు వరద పోటెత్తడంతో కొల్లేరు వాసులు భయాందోళనకు గురవుతున్నారు. అటు, పాదచారులు, వాహనదారులు కొల్లేరును దాటే ప్రయత్నం చెయ్యొద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు నిత్యావసరాలు, మందులను ప్రభుత్వం సరఫరా చేస్తుందని చెప్పారు. అటు, విజయవాడ నగరంలో వరద తగ్గిన ప్రాంతాల్లో దాదాపు 50 ఫైరింజన్ల ద్వారా ఇళ్లల్లో చేరిన మట్టి, రోడ్లపై బురదను తొలగిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టారు. ఇళ్లు, రోడ్లు, షాపులు ఇలా అన్నింటినీ శుభ్రం చేసిన అనంతరం బ్లీచింగ్ చల్లుతున్నారు. మొత్తం 113 ఫైరింజన్లు అందుబాటులో ఉంచినట్లు అధికార యంత్రాంగం తెలిపింది. మరోవైపు, పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, తాగునీరు సరఫరా కొనసాగుతోంది. అటు, విజయవాడలో మళ్లీ వర్షం పడుతున్న క్రమంలో నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. అటు, పైప్ లైన్ ద్వారా సరఫరా చేసిన నీటిని తాగొద్దని.. ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని అధికారులు తెలిపారు.

# వైసీపీలో జగన్ కీలక నియామకాలు

ఇందులో జిల్లా అధ్యక్షుల మార్పులు సహా పలు నియామకాలు ఉన్నాయి. అలాగే మాజీ అదనపు అడ్వకేటా జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డికి ప్రమోషన్ కూడా లభించింది.వైసీపీ అధినేత జగన్ కు సలహాదారుగా ఆళ్ల మోహన్ సాయిదత్ ను నియమించారు. అలాగే పెనమలూరుకు చెందిన వేణుగోపాల్ కృష్ణమూర్తిని రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు.

అటు వైసీపీ హయాంలో అదనపు అడ్వకేట్ జనరల్ గా పనిచేసిన పొన్నవోలు సుధాకర్ రెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అలాగే వైసీపీలో 41 అనుబంధ విభాగాలకు అధ్యక్షుల్ని కూడా నియమిస్తూ జగన్ ఓ ప్రకటన విడుదల చేశారు. మరోవైపు కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఎస్వీ మోహన్ రెడ్డిని నియమించారు. అలాగే నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని నియమిస్తూ జగన్ మరో ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వైసీపీ ఓటమి పాలయ్యాక జరుగుతున్న ఈ నియామకాలతో పార్టీలో జవసత్వాలు నింపేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా వచ్చే ఐదేళ్ల పాటు పార్టీని నిలబెడతారని భావిస్తున్న, ఆర్థికంగా బలవంతులైన వారిని ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే కూటమి ప్రభుత్వంతో సై అంటే సై అనే నేతలను జగన్ ఎంపిక చేస్తున్నారు. తద్వారా ఐదేళ్ల పాటు క్యాడర్ లోనూ పాజిటివ్ ఫీల్ నిలబెట్టాలని భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో అధునాతన ఏఐ సిటీ

ఉద్యోగాలు పోతాయనే భయం పట్టుకుందని.. అయితే ఆ టెన్షన్ అవసరం లేదని.. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది లభిస్తుందన్నారు. రైల్ ఇంజిన్, టీవీ, కెమెరాతో ప్రారంభమైన ఆవిష్కరణలు ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ దాకా వచ్చాయన్నారు. కార్యక్రమం అనంతరం సీఎం రేవంత్ రెడ్డిని ప్రపంచ దిగ్గజ టెక్ సంస్థ ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ (ఎమర్జింగ్ టెక్ అడ్వకేసీ) డానియెలా కాంబ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) భవిష్యత్తు, నూతన ఆవిష్కరణల అన్వేషణ తదితర అంశాలపై ఇరువురూ చర్చించారు. హైదరాబాద్ శివారు ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల ప్రాంగణంలో అధునాతన ఏఐ సిటీని తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తోన్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

ఫ్యూచర్ సిటీని ఏఐ రాజధానిగా తీర్చిదిద్దాలనే తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికల పట్ల ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ ఆసక్తి కనబరిచారు. ఈ సమావేశంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మదన్ మోహన్, ఇతర ఉన్నతాధికారులు, ఐబీఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేసీఆర్, స్మితా సబర్వాల్‌కు కోర్టు సమన్లు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు గురువారం సమన్లు జారీ చేసింది. అక్టోబర్ 17న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడం వల్ల ప్రజా ధనానికి భారీ నష్టం వాటిల్లిందని భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను విచారించిన కోర్టు గతంలోనే మాజీ సీఎం కేసీఆర్, మరో ఏడుగురికి నోటీసులు పంపింది. నోటీసులు అందుకున్నవారిలో మాజీ మంత్రి హరీశ్ రావు తరపున లలిత రెడ్డి, సుకన్య, అడ్వకేట్లు మెమో అప్పిరియన్స్ అయ్యారు. మెగా కృష్ణారెడ్డి, రజత్ కుమార్, ఎల్అండ్ టీ ఎండీ సురేశ్ కుమార్ తరపున సుప్రీంకోర్టు అడ్వకేట్ అవదాని, శ్రావణ్ రావు మెమో అప్పిరియన్స్ అయ్యారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్లు హరి రామ్, శ్రీధర్ తరపున వరంగల్ అడ్వకేట్ నరసింహారెడ్డి మెమో అప్పిరియన్స్ అయ్యారు. అయితే, ఈరోజు మాత్రం మాజీ కేసీఆర్, ఐఏఎస్ అధికారణి స్మితా సబర్వాల్ కోర్టుకు హాజరుకాకపోవడంతో అక్టోబర్ 17న విచారణకు హాజరుకావాలని భూపాలపల్లి జిల్లా కోర్టు మరోసారి సమన్లు జారీ చేసింది.

# ట్రాఫిక్ అలర్ట్

**– 3 రోజుల పాటు ఆ మార్గాల్లో ఆంక్షలు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ వాసులకు పోలీసులు ట్రాఫిక్ అలర్ట్ ఇచ్చారు. మరో రెండు రోజుల్లో గణేష్ ఉత్సవాలు మొదలవుతున్న నేపథ్యంలో భారీ గణనాథులు గల్లీల్లోకి చేరుకుంటున్నాయి. అయితే ఈ రెండు రోజులు గణనాథుల విగ్రహాలు భారీగా జరగనున్న నేపథ్యంలో ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు అధికారులు. నగరంలో ఎక్కువ శాతం ధూల్‌పేట నుంచి వినాయక విగ్రహాలు నగరవ్యాప్తంగానే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలకు, ఇతర జిల్లాలకు తలరించనున్నారు. ఈ నేపథ్యంలోనే 7వ తేదీ రాత్రి 10 గంటల వరకు ఆ మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. గణేశ్ విగ్రహాలు తీసుకెళ్లే వాహనాలు ఎంజే మార్కెట్ బ్రిడ్జి నుంచి గాంధీ విగ్రహం వైపు (ధూల్ పేట) వరకు మాత్రమే అనుమతించనున్నారు. ఎంజే బ్రిడ్జి నుంచి పురానాపూల్ వరకు ఇతర వాహనాలు అనుమతించరు. కాగా వాహనదారులు ఈ విషయాన్ని గమనించి ప్రయాణాలు సాగించాలని పోలీసులు కోరుకుంటున్నారు.మరోవైపు గణేష్ ఉత్సవాల కోసం రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. అంతేకాకుండా గణేష్ ఉత్సవాల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మండపాల నిర్వాహకులకు తీపి కబురు కూడా వినిపించారు. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్టు ప్రకటించారు. నగరంలో ఎక్కడ ఉత్సవాలు నిర్వహించాలన్నా మొదట పోలీసుల పర్మిషన్ తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. మరోవైపు ఉచిత విద్యుత్ కోసం మండపాల నిర్వాహకులు దరఖాస్తులు తీసుకోవాలని వాటిని పరిశీలించి మండపాలకు స్వయంగా విద్యుత్ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించాలని రేవంత్ ఆదేశించారు. మరోవైపు చిత్తశుద్ధి, నిబద్ధతతో గణేష్ ఉత్సవాలు నిర్వహించేలా జాగ్రత్త వహించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్సవాలతో పాటు నిమజ్జనానికి సంబంధించి కూడా సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే అధికారులు కీలక దిశానిర్దేశం చేశారు. నిమజ్జనాలకు ఉత్సవ నిర్వాహకుల నుంచి సహకారం కావాలని రేవంత్ రెడ్డి కోరారు. ప్రాంతాల వారీగా వినాయకుల నిమజ్జనానికి సంబంధించి పూర్తి యాక్షన్ ప్లాన్ ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ అరెస్ట్

అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ దిలీప్‌పై కేసు నమోదవగా పూర్తి వివరాలు సమర్పించే వరకు అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోసారి రేవంత్ రెడ్డి సర్కారును టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్నారన్న కారణంతో నేడు సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. అయితే తమ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ బురద జల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే.అయితే కొణతం దిలీప్‌ను అరెస్ట్ చేయటాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా.? అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్థ చేతగానితనాన్ని దిలీప్ ప్రశ్నించటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేకపోతోందన్నారు. కొద్దిరోజుల క్రితం కూడా ఓ తప్పుడు కేసులో దిలీప్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తే హైకోర్టు మొట్టికాయలు వేసినా బుద్ధి రాలేదని విమర్శించారు. ప్రభుత్వాన్ని సోషల్ మీడియా వేదికగా నిలదీస్తున్న దిలీప్ గొంతును నొక్కేయాలన్న ఉద్దేశంతోనే మరోసారి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారంటూ కేటీఆర్ ఆరోపించారు. ఎందుకు ఏ కేసులో అరెస్ట్ చేస్తున్నారన్న సమాచారం కూడా ఇవ్వకుండా అరెస్ట్ చేశారని కేటీఆర్ మండిపడ్డారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో తెలంగాణలో పాలన కొనసాగించవచ్చని అనుకుంటే అది రేవంత్ రెడ్డి భ్రమేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా ఇంకెన్ని అక్రమ నిర్బందాలు చేసినా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వాళ్లు ఇంకా ఇంకా పుట్టుకొస్తారంటూ హెచ్చరించారు. అక్రమంగా అదుపులోకి తీసుకున్న దిలీప్‌ను వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణలోని భారీ ఎన్‌కౌంటర్

తెలిసింది. లచ్చన్న సహా ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం అందింది. అయితే ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల ఛత్తీస్‌ఘడ్ దంతెవాడలోనూ భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఆ ఎన్‌కౌంటర్‌లో మ్మొత్తం 9 మంది ప్రాణాలు కోల్పోగా తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టుల మృతి చెందారు. ఇది మావోయిస్టులకు ఎదురుదెబ్బే అని చెప్పొచ్చు. కాగా, తెలంగాణలో చాలా కాలంగా మావోయిస్టుల కదలికలు అంతగా లేవనే చెప్పొచ్చు. పోలీసులు కూంబింగ్ ముమ్మరం చేయటంతో వారి కదలికలు తగ్గాయి. అడపాదడపా ఎన్‌కౌంటర్లు జరిగినా ఈ స్థాయిలో మాత్రం మావోయిస్టులు హతం కాలేదు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సరిహద్దు జిల్లాలు, ఏజెన్సీ ప్రాంతాలను అలర్ట్ చేశారు.

# తెలంగాణలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్

రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క ఉచిత విద్యుత్‌పై కీలక ప్రకటన చేశారు. మరోవైపు ఉపాధ్యాయులకు కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత ఇస్తుందని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కంపెనీల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు భోదించే విద్యావ్యవస్థ లేదని అభిప్రాయపడిన భట్టి రాష్ట్ర విద్యావ్యవస్థను మారాల్సి ఉందని చెప్పుకొచ్చారు.ం

ఈ క్రమంలోనే విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు “స్కిల్ యూనివర్సిటీ” ఏర్పాటు చేస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామన్నారు. ఇంటర్నేషనల్ స్కూళ్లతో పోటీపడే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసిన సమయంలో చక్కగా సహకరించారని తెలిపారు. ఉపాధ్యాయులు ఎంత గొప్పవాళ్లయితే సమాజం అంత గొప్పగా తయారవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ఇదిలా ఉంటే ఇప్పటికే తెలంగాణలో సామాన్యులకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అందిస్తోంది రేవంత్ రెడ్డి సర్కార్.

200 యూనిట్ల వరకు కరెంటు వాడుకున్న వారికి విద్యుత్ సిబ్బంది జీరో బిల్లులు జారీ చేస్తున్నారు. అయితే ఈ పథకం ఇంకా అమలు కానివారు ఇప్పటికి కూడా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. మరోవైపు గణేష్ ఉత్సవాల సందర్భంగా కూడా రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.

గణేష్ మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఉచిత విద్యుత్ కోసం మండప నిర్వాహకులు దరఖాస్తు చేసుకుంటే విద్యుత్ అధికారులే స్వయంగా వెళ్లి కనెక్షన్ ఇస్తారని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేశారు.

# రామడుగు ప్రాజెక్టులో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా రామడుగు ప్రాజెక్టులో రూరల్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లి దయతోని భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టు నిండింది ఆయకట్టు



రైతులకు పాడిపంటలు సుఖశాంతులతోనే ఉండాలని అన్నారు.మనకు వచ్చిన రిపోర్ట్ వల్ల పాత ఇండ్లు ధర్పల్లి లో 6 ఇందల్వాయి లో తొమ్మిది జాక్రంపల్లి ల్లో 4 సిరికొండ లో మాత్రం 27 మొత్తం 61 అవన్నీ కూడా మన అధికారులు తప్పకుండా సర్వే చేయడం జరుగుతుంది.ఒక టోల్ ఫ్రీ నెంబర్ కూడా పెట్టారు. అందులో ఆర్డిఓ ఆఫీస్ లో దీని వల్ల మనకు అందరు మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి అందరు ప్రజలలోని మధ్యనే ఉండి ప్రజలకు అవసరాలు తీరుస్తూ వారిని కాపాడాలని కంకణం కట్టుకుని ఉన్నాం. పంట నష్టం అయితే కూడా రూపాయలు ఇప్పుడు ముఖ్యంగా మనము అంటే మన రాష్ట్రం విషయానికొస్తే దగ్గర దగ్గర 10,000 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. మొత్తం రోడ్లు కానీ పంటలు కానీ విషయంలో దానికి మనం కేంద్ర ప్రభుత్వం కూడా నివేదిక ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున నేను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఒకటే డిమాండ్ చేస్తూ ఉన్నాను. గతంలో ప్రతిదానికి వచ్చి రోడ్డుమీద ధర్నాలుచేసేవారు ఎక్కడున్నారు.? కవిత జైలు నుండి బయటకు వచ్చి నందుకు ఏదో సాధించినట్లు బయటకు తీసుకువచ్చి పటాకులు కలుస్తున్నరు కేటీఆర్ అమెరికాలో ఉన్నాడు. రాష్ట్ర బిజెపి ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏం సాధిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, ముపప్ప గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓ రైతుని నిర్వాకం వల్ల రాహదారి ముసుక పోయింది



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సీతయ్ పేట నుంచి ధర్పల్లి వచ్చే రహదారిలో రాకపోకలు నిలిచిపోయిన సందర్భంలో మధ్యలో ఉన్న కల్వట్ ను రైతు మూసివేసాడు అంటూ దాన్ని తిరిగి తెరిపించాలని ఎండిఓ ను ఎమ్మార్వో ను అధికారులను పిలిచి చూయించి సమస్య శాంతియుతంగా పరిష్కరించాలని లొక్కిడి రాములు అన్నారు. ధర్పల్లి, సితాయిపేట్, విడిసి కమిటీ సభ్యులకు మన రెండు ఊర్ల ను కలిపే రోడ్డు ఓ వ్యక్తి లాభం కొరకు నీటిని మూసి వేయడం వలన నిన్న పెద్ద సమస్య జరిగింది. ఇలా కాకుండా రెండు గ్రామాల పెద్ద మనుషులు కలిసి దాన్ని కాపాడాలని కోరుతున్నామన్నారు.

## కారుణ్య వెల్ఫేర్ సొసైటీలో పలువురి ఎన్నిక



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) మానవసేవే మాధవ సేవగా భావించి నాలుగు సంవత్సరాలుగా విశేషమైన సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ కారుణ్య వెల్ఫేర్ సొసైటీలో వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు పలువురి ఎన్నిక కార్యక్రమం నిజాంపేట్‌లోని సంస్థ కార్యాలయంలో జరిగింది. కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం. జోసఫ్, కార్యదర్శిగా కొంకి రాము, కార్యవర్గ సభ్యులుగా కోనాల కిరణ్, గంగాధర్, అట్లూరి అంజని, వినయ్‌లను నియమించినట్లు దాసి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, ఆశయంగా భావించి పనిచేయాలని, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని దాసి నాగరాజు కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా పదవులు పొందిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బాచుపల్లి శాఖ అధ్యక్షులు ప్రసాద్ రాజుతో పాలు పలువురు పాల్గొన్నారు.

# వర్షాలు మిగిల్చిన విషాదం

- జనజీవనం అస్తవ్యస్తం
- నగరాలు మునగడానికి కారణం కబ్జాలే
- కబ్జాలపై పట్టించుకోని గత ప్రభుత్వాలు
- ప్రభుత్వం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందినంత దండుకున్నారు.
- కబ్జా రాయుల్ల గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్న హైడ్రా.
- హైడ్రా పనితీరుకు పెరుగుచున్న ప్రశంసలు







హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ నుండి అతి భారీ వర్షాల విలయ తాండవం ప్రజాజీవనం అతలాకుతలంగా మారింది. ముఖ్యంగా ముంపు ప్రాంత ప్రజల జీవితాలు స్థంభించి పోయాయి. ఒక్క రోజులోనే ఏళ్ల పాటి కష్టం దాపురించింది. భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల ఎంతటి విపత్కర పరిస్థితులు ఉత్పన్నమైన్నాయో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలే నిదర్శనం. ఉప్పొంగిన వాగులతో కాలనీలు చెరువులను తలపించగా ఇళ్లన్నీ నీట మునిగాయి. ఇలా రాష్ట్రాల్లో వర్షం తెచ్చిన కష్టం, నష్టం గురించి ఎంత చెప్పినను తక్కువే. మరి ఇలాంటి విపత్తులకు ప్రజలు బలి కావాల్సిందేనా వీటి నుంచి బయటపడే మార్గాలు లేవా గత శనివారం రాత్రి మొదలు ఆదివారం మధ్యాహ్నం వరకు కురిసిన వర్షం మిగిల్చిన నష్టం అంచనాలకు కూడా అందడం లేదు. వాగులు, వంకలు ఉప్పొంగడంతో ఊహకందని విషాదం చోటుచేసుకుంది. ముఖ్యంగా ముంపు భాధితులకు కన్నీటికి కారణమైంది. భారీ వర్షాలతో ముద్దయిన ఖమ్మం నగరంపై మున్నేరు వాగు విరుచుకుపడింది. కనీవిని ఎరగని విపత్తు, ఖమ్మం నగరాన్ని సగం ముంచింది.

### ముంచిన మున్నేరు..

ఖమ్మం నగరం సమీపంలోని మున్నేరు వాగులో ప్రవాహ ఉధ్ధృతి పెరగడంతో పరీవాహకంలోని కాలనీలు, బస్తీలు మునిగిపోయాయి. సుమారు 15 కాలనీలు ముంపునకు గురయ్యాయి. 10 అడుగుల మేర వరద ప్రవహించడంతో కొన్ని భవనాల రెండో అంతస్తు వరకు నీరు చేరింది. మూడో అంతస్తు, ఆపైన ఉన్న భవనాలపైకి జనం చేరుకుని సాయం కోసం ఎదురుచూశారు. ఖమ్మం జిల్లాలో 110 గ్రామాలు వరద ప్రభావానికి గురైనట్లు అధికారుల అంచనా. వరదలతో కార్లు, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. కొన్ని ఇళ్లు, దుకాణాల నుంచి సరకులు వరదపాలు అయ్యాయి. వరద ముంపుతో పునరావాస కేంద్రాలకు వెళ్లిన ప్రజలు తిరిగి ఇళ్లకు చేరుకుని గుండెలవిసేలా రోదిస్తున్నారు. దెబ్బతిన్న వీధులు, ఇళ్లను చూసి గుండెలు బాదుకుంటున్నారు. ప్రతి నివాసంలో 2 నుంచి 4 అడుగుల మేర ఒండ్రు మట్టి పేరుకు పోయిన దయనీయ పరిస్థితి.

### వర్షం మిగిల్చిన విషాధం..

ఇంట్లోని నిత్యావసర సరుకులు, ఇతర వస్తువులన్నీ కొట్టుకుపోవడంతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారిపోయాయి. ఏళ్ల పాటు చేసిన కష్టం వరదపాలై భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారడంతో భాధితులు కన్నీటిపర్యంతం అవుతున్నారు. తమ జీవితాలు యథాస్థితికి చేరాలంటే ఎన్నేళ్లు పడుతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరాలు, పట్టణాల మధ్యలో ఉన్న నదులు వాగులు, ఉప్పొంగితే ఎంత ప్రమాదకరమే చెప్పడానికి మున్నేరు, విజయవాడలో జరిగిన ఘటనలే నిదర్శనం. గతంలో హైదరాబాద్‌లో కూడా ఇదే పరిస్థితి తలెత్తింది. 2020లో కురిసిన భారీ వర్షాలకు భాగ్యనగరం అతలాకుతలమైంది. ఏటా 800 మిల్లీమీటర్ల నమోదయ్యే వర్షాపాతం, వారం రోజుల్లోనే 700 మిల్లీమీటర్లు నమోదైంది. ఆనాటి వర్షం దాటికి ఎల్‌బీనగర్ నియోజకవర్గం హరిహరపురంలోని 700 కాలనీలు, దిగువన 18 కాలనీలు నెలరోజుల పాటు నీటిలోనే ఉన్నాయి. మన్సూరాబాద్‌లోని చెరువు కింద ఉన్న సరస్వతినగర్, ఆగమయ్యకాలనీ, ఇతరత్రా ప్రాంతాల్లోని వెయ్యికిపైగా ఇళ్లు వరదలో మునిగాయి. సుష్మా చౌరస్తా వరకు ముంపు తలెత్తింది. గుర్రం చెరువుకు గండిపడటంతో పాతబస్తీలో చాలా ప్రాంతాలు జలమయం అయ్యాయి. టోలీచౌక్‌లోని నదీంకాలనీ పూర్తిగా నీట మునిగింది. విరాహత్ నగర్, నీరజ్ కాలనీ, బాలరెడ్డినగర్ కాలనీల్లో వరద నీరు చేరింది. జూబ్లీహిల్స్, ఫిలింనగర్‌లోని వరద నీరు పూర్తిగా చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల నుంచి వచ్చిన వరద నదీంకాలనీ, విరాసత్ కాలనీని ముంచేసింది. గతేడాది వరంగల్ లోను ఇదే పరిస్థితి నెలకొంది. అకాల వర్షంతో నగరంలోని అనేక ప్రాంతాలు నీట మునిగాయి. ఒక అంతస్తు వరకు నీరు చేరగా, జనాలు ఇళ్లపైకి ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నారు .

### జనజీవనం అస్తవ్యస్తం..

వాస్తవానికి మన దేశంలో నదులను దేవతలుగా భావిస్తారు. ఒక చోట పుట్టి వివిధ ప్రాంతాలను చుట్టేస్తాయి నదులు, వాగులు. భూగర్భ జలాల పెంపునకు ఇవి దోహదపడతాయి. అలాంటి వాటిలో ఖమ్మంలోని మున్నేరు ఒకటి. అంతటి ప్రాముఖ్యత కలిగిన నదులు, వాగులు భారీ వర్షాలతో విపత్తులను తీసుకొస్తున్నాయి. సామర్థ్యానికి మించి వస్తున్న వరదలతో చుట్టుపక్కల ప్రాంతాలను ముంచేస్తున్నాయి. ఇళ్లు, కాలనీలు, నగరాలు అనే తేడా లేకుండా అన్నింటినీ తమలో మిళితం చేసుకుంటున్నాయి. ఫలితంగా లక్షలాది ప్రజల కన్నీటికి కారణమై జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి.

### వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు..

నిత్యం ట్రాఫిక్ సమస్యలతో విలవిలలాడే నగర జనాలు వర్షంతో దెబ్బతిన్న రోడ్లపై ప్రయానిస్తు తమ సహణాన్ని పరీక్షించుకుంటున్నారు. వర్షం మిగిల్చిన విషాధాన్ని రోడ్లపై ఏర్పడ్డ గతుకులు గుంతల్లో కళ్ళకు కట్టునట్లు చూడవచ్చు. ఈ రోడ్లపై ప్రయానించే వాహణచోదకులకు, పాధాచారులకు నరకప్రాయంగా మారింది.

### కబ్జాలే కారణమా..

గతంలో అధికారాన్ని, పలుకుబడిని దుర్వినియోగం చేసి చెరువులను, కుంటలను యధేచ్ఛగా కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో వర్షాల వల్ల వచ్చే వరదలు కాలనీలను ముంచెత్తుతున్నాయి. కబ్జాల మూలంగా చెరువులు కుంటలు కనుమరుగై కాలనీలుగా రూపాంతరం చెందాయి. దీంతో చినుకు పడితే చిత్తడే అనే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటి వరకు ప్రభుత్వ ప్రతిపక్ష పార్టీలనే భేధం లేకుండా చేతికందినంత దండుకోవడంతో కాలనీలన్ని జలమయమై చెరువులుగా దర్శనమిస్తు ప్రజల జీవితాలను కన్నీటిమయం చేస్తున్నాయి. ఈ సత్యాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా విభాగం ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలను కూకటి వేళ్ళతో కూల్చివేస్తు కబ్జారాయుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తుంది. దీంతో జిల్లాల్లో కూడా హైడ్రా వంటి విభాగాన్ని ఏర్పాటు చేసి కబ్జాలచెర నుండి విముక్తి చేయాలనే డిమాండ్లు పెరుగుచున్నాయి. అంతేకాక పక్క రాష్ట్రాలు కూడా హైడ్రా పనితీరును ప్రశంసిస్తుండడం గమనార్హం

# సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాసలీలలు

## - టీడీపీ సీరియస్, సస్పెన్షన్ వేటు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగు దేశం పార్టీ సంచలనం నిర్ణయం తీసుకుంది తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యే ఆదిమూలం మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయని ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది టీడీపీ అధిష్టానం. అధినేత ఆదేశాలతో ఎమ్మెల్యే ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రెస్‌నోట్ విడుదల చేశారు. టీడీపీకి చెందిన తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై సొంత పార్టీ నాయకురాలే లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. ఆమెతో ప్రైవేట్ హోటల్లో ఆయన ఏకాంతంగా గడుపుతున్న వీడియోలు బయటకు వచ్చాయి. ఆమె హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ఎమ్మెల్యేతో కలిసి ఉన్న ప్రైవేట్ వీడియోలను మీడియాకు విడుదల చేశారు. ఎమ్మెల్యే తనను బెదిరించి బలవంతంగా లొంగదీసుకున్నట్లు ఆ మహిళ ఆరోపించారు. లైంగికంగా తన కోరిక తీర్చకుంటే కుటుంబం మొత్తాన్ని అంతం చేస్తానని ఎమ్మెల్యే ఆదిమూలం బెదిరించారని తప్పనిసరి పరిస్థితుల్లో అతడికి లొంగక తప్పలేదని బాధిత మహిళ చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీలో ఇలాంటి ఎమ్మెల్యేలు ఉండొద్దని బాధిత మహిళ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఎమ్మెల్యే ఆదిమూలం ఎలాంటివాడో అందరికీ తెలియాలనే ఉద్దేశంతోనే రాసలీలలను పెన్ కెమెరాలో రికార్డు చేసినట్లు ఆ మహిళ వెల్లడించారు. తన దగ్గర అన్ని సాక్ష్యాలు ఉన్నాయని ఎమ్మెల్యే తనకు 100 సార్లు కాల్ చేశాడంటూ లేఖతో పాటు స్క్రీన్ షాట్లను కూడా ఆమె జత చేశారు. ఎమ్మెల్యే తనకు రాత్రిళ్లు మెసేజ్‌లు చేసి వేధించేవారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్తకు ఈ విషయం తెలియడంతో ఆయన సహకారంతో ఎమ్మెల్యే పిలిచిన రోజు పెన్ కెమెరా పెట్టుకుని హోటల్‌కి వెళ్లి ఆయన రాసలీలన్నీ అందులో రికార్డు చేశానని చెప్పుకొచ్చారు. మహిళల జీవితాలతో ఆడుకునే ఇలాంటి వాళ్లని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని సీఎం చంద్రబాబును బాధితురాలు డిమాండ్ చేశారు. ఆదిమూలంపై కఠినచర్యలు తీసుకుని తనకు, తన కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని ఆమె కోరారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ టిక్కెట్ ఇవ్వకపోవడంతో వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసిన కోనేటి ఆదిమూలం టీడీపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. తాజాగా ఆయన ఈ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే ఆ వీడియోలతో తనకు సంబంధం లేదని ఆయన అంటున్నారు. ఆ వీడియో మార్ఫింగ్ చేసిందని చెప్పుకొచ్చారు. పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై సత్యవేడు ఎమ్మెల్యే ఇంకా స్పందించాల్సి ఉంది.

# ఈనెల 11న బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ భేటీ..



హైదరాబాద్ **(ప్రశ్న న్యూస్)**ఈనెల 11న బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ భేటీఈనెల 11న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆ పార్టీ నేతలతో భేటీ కానున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ భావిస్తోంన్న నేఫథ్యంలో రైతుల సమస్యలు, కాంగ్రెస్ హామీల అమలులో జాప్యం, ప్రజా సమస్యలపై ఎలా పోరాడాలనే దానిపై వ్యూహాలు రచించనున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ కష్టాలు, రైతు భరోసాపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు కేసీఆర్ నిరసనలు, రోడ్ షోలు చేపట్టనున్నట్లు సమాచారం.


# డబుల్ బెడ్ రూమ్ లపై స్పందించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

- చిలకలగూడ లోని ధోబిఘాట్ ప్లాట్లు పేద ప్రజలకు కేటాయించాలి
- పేద ప్రజల కోసం సుదీర్ఘ పోరాటం చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి ఏ ఎస్ భాస్కర్ గిరి
- పేద ప్రజలకు కాకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకు కేటాయించినట్లు ఆరోపణలు
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వ్యవహారంలో ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ది తీవ్ర నిర్లక్ష్యం









**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ లోని చిలకలగూడ ధోభి ఘాట్ లో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోట్ల రూపాయలతో తలపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు డిగ్నిటీ హౌసింగ్ కాలనీ తేదీ 22-10-2015 న శంకుస్థాపన చేసి తేదీ 08-07-2021న 204 ప్లాట్లు వ్యాపారం కోసం షట్టర్ లు నిర్మాణం పూర్తయి భారీ ఖర్చుతో ప్రారంభోత్సవం చేపట్టి మూడేళ్ళైనా నిరుపయోగంగా లబ్ధి దారులకు నేటికీ కూడా ఇవ్వకుండా స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తీవ్ర జాప్యం చేస్తున్నారని హై కోర్టు న్యాయవాది ఏ.ఎస్. భాస్కర్ గిరి చీఫ్ జస్టిస్ కి ఇచ్చిన ఫిర్యాదు ఓ సి జె నెంబర్.1734 ఆఫ్ 2024 పై స్పందిస్తూ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని లీగల్ సర్వీస్ ద్వారా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. 2021లో నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవం అయినప్పటికీ ఇంకా లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్లాట్లు మంజూరు చేయకపోవడం పట్ల స్థానిక ఎంఎల్ఏ పై ఏ ఎస్ భాస్కర్ గిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూములను ఇదిగో ఇస్తున్నాం, అదిగో ఇస్తున్నాం అంటూ స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసారని చివరికి ధోబి ఘాట్ ను పట్టించుకోవడంలేదని భాస్కర్ గిరి ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేశారు. రజకులకై నిర్మించిన ప్లాట్లను బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, ఇతరులకు ఇవ్వడానికే ప్రయత్నం చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎమ్మెల్యే కాలక్షేపం చేయడం జరుగుతుందని ఆరోపించారు. కాలనీలో మీకు ప్లాట్లు ఇప్పిస్తామంటూ కొంతమంది బ్రోకర్లు డబ్బులు కాజేసిన వారి పై క్రిమినల్ కేసులు కూడా రిజిస్టర్ అయినప్పటికి డబ్బులు మాత్రం రాలేదని అక్రమార్కులకు అండగా నేతలు ఉండడం జరుగుతుందని బాదితులు ఆందోళన చెందుతున్నారని భాస్కర్ గిరి అన్నారు.

# శివాజీ విగ్రహ తయారీలో అవినీతి

## - అందుకే కూలిందన్న రాహుల్



**పుణె :** మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ విగ్రహం కూలడానికి కారణం విగ్రహం తయారీలో శిల్పి అవినీతి ఉందని కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకుడు పతంగ్ రావు కదం విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు మహారాష్ట్రలోని సాంగ్లీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతేకాక పెద్ద నోట్ల రద్దు(డీ మానిటైజేషన్), తప్పుడు పద్ధతిలో జిఎస్ టి అమలు చేయడంపై కూడా ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలన్నారు. సింధుదుర్గ్ లోని రాజ్ కోట్ కోట వద్ద శివాజీ విగ్రహం కూలిపోయింది. ప్రధాని మోడీ గత వారం మహారాష్ట్ర సందర్శించి క్షమాపణలు కూడా కోరారు. 'మహారాష్ట్ర చక్రవర్తి మా ఆరాధ్య దైవం' అని కూడా అన్నారు. 35 అడుగుల శివాజీ విగ్రహాన్ని మోడీ గత ఏడాది డిసెంబర్ 4న ఆవిష్కరించారు. కానీ ఆ విగ్రహం ఆగస్టు 26న కూలిపోయింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ ' ప్రధాని మోడీ కేవలం మహారాష్ట్ర రాజుకే కాదు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి క్షమాపణలు చెప్పాలి' అన్నారు.

'ప్రధాని పెద్ద కాంట్రాక్టులను కొంత మంది పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్నందుకు, పెద్ద నోట్లను రద్దు చేసినందుకు(డీమోనిటైజేషన్), తప్పుడు జిఎస్ టి విధానం అవలంబించినందుకు, దానివల్ల చిన్న, మధ్య తరహా వ్యాపారులు దెబ్బతినడమేకాక, తద్వారా నిరుద్యోగం పెరిగినందుకు ప్రధాని క్షమాపణలు చెప్పాలి' అని రాహుల్ గాంధీ అనక్నారు. కోట్ల కొద్ది రూపాయల రుణ మాఫీ బడా పారిశ్రామిక వేత్తలకు చేస్తూ, రైతులకు రుణమాఫీ చేయకపోవడంపై కూడా విమర్శించారు. ధనవంతులకు రుణ మాఫీ చేసినప్పుడు, పేదలకు ఎందుకు చేయరు? అని ప్రశ్నించారు. త్వరలో మహారాష్ట్రలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్, దాని మిత్రపక్షం(మహా వికాస్ అఘడి కూటమి) గెలిచి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. ' అవసరమైనప్పుడు నేను ఇక్కడ ఉంటాను' అని భరోసా ఇచ్చారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588